



అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

ఆదివారం 08 డిసెంబర్ 2024 | పేజీలు : 04


# ఈ నెల 13న అనంతకు వైఎస్ జగన్ ?

**అనంతపురం, డిసెంబర్ 07 ప్రభాతవార్త బ్యూరో**

వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఈనెల 13 తేదీన అనంతపురం కు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఉద్యమాలకు పుట్టినిల్లు అయిన అనంతపురం నుంచి సమర శంకారం పూరించేందుకు వైయస్ జగన్ సన్నాహాలు చేస్తున్నట్లు తెలియ వచ్చింది. రైతులు సమస్యలపై నిర్వహించే అనంతపురంలో నిర్వహించే భారీ ప్రదర్శనలో పాల్గొని రైతుల సమస్యలపై కూటమి ప్రభుత్వం స్పందించే విధంగా ఒత్తిడి తేవాలనే ఆలోచనలో ఉన్నారు. అయితే వైసిపి అధినేత వైఎస్ జగన్ జిల్లా పర్యటన సంబంధించి అధికారికంగా ఎవరు ప్రకటించలేదు.. వైసీపీ జిల్లా నేతలు శనివారం ఇక్కడ విలేకర్ల సమావేశం నిర్వహించినప్పటికీ ఆ సమావేశంలో వైయస్ జగన్ జిల్లా పర్యటన సంబంధించి ఎవరు ప్రకటించలేదు.. ఇదిలా ఉండగా ఈనెల 13వ తేదీన రైతుల సమస్యలపై రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో వైసిపి ప్రదర్శన నిర్వహించి ఆయా జిల్లా కలెక్టర్లకు వినతి పత్రాలు ఇవ్వాలని ఆ పార్టీ నిర్ణయించిన విషయం తెలిసిందే. రైతులు కష్టపడి పండించిన ధాన్యానికి మద్దతు ధర, రైతుకు 20,000 పెట్టుబడి సాయం, పంటల బీమా పునరుద్ధరణ తదితర డిమాండ్లపై ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు వైసీపీ ఆందోళనకు శ్రీకారం చుట్టింది. గత బుధవారం తాడేపల్లిలో వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అధ్యక్షతన రాష్ట్రస్థాయిలో అన్ని జిల్లాల వైసీపీ అధ్యక్షులు, ఇతర పార్టీ నేతలతో సమావేశము నిర్వహించి భవిష్యత్తులో చేపట్టే ఆందోళన కార్యక్రమాలకు ప్రణాళిక రూపొందించారు. అందులో భాగంగా ఈనెల 13వ తేదీన రైతు సమస్యలపై జిల్లా కేంద్రాల్లో ప్రదర్శన నిర్వహించి జిల్లా కలెక్టర్లకు వినతి పత్రాలు ఇవ్వాలని, డిసెంబర్ 27 తేదీన రాష్ట్ర ప్రభుత్వం పెంచిన కరెంట్ చార్జీలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమాలు, జనవరి 3న ఫీజు రియంబర్స్మెంట్, వసతి దీవన బకాయలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమాలు నిర్వహించేందుకు వైసీపీ సన్నాహాలు చేస్తోంది. అందులో భాగంగా ఆయా జిల్లాల్లో కార్యక్రమాలు నిరసన కార్యక్రమాలు నిర్వహించేందుకు వైసిపి నేతలు, కార్యకర్తలు సమావేశం చేస్తున్నారు. కాగా అనంతపురం జిల్లా వైసీపీ కార్యాలయంలో శనివారం వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, వైసిపి కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య లు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 13న రైతు సమస్యలపై నిర్వహించే ర్యాలీలో రాష్ట్రంలో కూటమి భాగస్వామ్య పార్టీలు కాకుండా అన్ని పక్షాలు, మేధావులు, రైతు సంఘాలు పాల్గొనాలి విజ్ఞప్తి చేశారు. వైసీపీ ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాలను కూటమి ప్రభుత్వం నిర్వీర్యం చేసింది అన్నారు. పండిన పంటలకు గిట్టుబాటు ధరలు రావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లాలో కిసాన్ రైలును పునరుద్ధరించాలి. వైసీపీ హయాంలో కిసాన్ రైలు 50 శాతం సబ్సిడీతో వస్తే.. ఇప్పుడా పరిస్థితి లేదు అని చెప్పారు. అనంతపురం జిల్లాలో పండ్ల తోటలు అధికం. గిట్టుబాటు ధరతో పాటు మార్కెట్ సౌకర్యం కల్పించాలి. కిసాన్ ఉడాన్ కింద విమానాల ద్వారా సరుకు తరలించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి అని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



**అనంత నుంచి ఉద్యమాలకు శ్రీకారమా... ?**
**రైతుల సమస్యలపై కూటమి ప్రభుత్వం వైఖరి నిరసిస్తూ వైసీపీ ర్యాలీకి కార్యాచరణ**

# చంద్రబాబు రైతు పక్షపాతి

**- విద్యుత్ ఉపకేంద్రానికి భూమి పూజ చేసిన మంత్రి సవిత ఎంపీ పార్థసారథి**




విద్యుత్ ఉపకేంద్రానికి భూమి పూజ చేస్తున్న మంత్రి సవిత ఎంపీ పార్థసారథి

**రొద్దం డిసెంబర్ 7 ప్రభాతవార్త**

మండల పరిధిలోని దొడగట్ట గ్రామంలో శనివారం విద్యుత్ ఉపకేంద్రానికి భూమి పూజ చేసి రైతుల పక్షపాతి చంద్రబాబు అని మంత్రి, ఎంపీ తెలియజేశారు. దొడగట్ట గ్రామానికి మంత్రి సవిత, ఎంపీ పార్థసారథి రావడంతో గ్రామస్తులు పూల వర్షం కురిపిస్తూ బాణాసంచా పేల్చుతూ ఘన స్వాగతం పలికారు. ఎస్సీ కాలనీలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అంబేద్కర్ అమర్ రహే అని నినాదాలు చేయడం జరిగింది. అనంతరం భూమి పూజ చేసి శిలాఫలకం ఆవిష్కరించి రైతులను, గ్రామస్తులను ఉద్దేశించి మంత్రి సవిత పార్లమెంటు సభ్యుడు పార్థసారధిలో మాట్లాడుతూ విద్యుత్ ఉపకేంద్రం నుండి 6 గ్రామాల ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అంతరాయం లేని విద్యుత్ సరఫరా ఇవ్వడానికి వీలవుతుందని నూతన 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రం 5్య సామర్థంతో సుమారు 2.5 కోట్ల రూపాయల ఖర్చులతో వంద రోజుల్లో పని పూర్తి చేయాలని కాంట్రాక్టర్ రమణకు తెలియజేశారు. అంతేకాకుండా దొడగట్ట పరిసర ప్రాంతాల్లో సోలార్ కు భూములు ఇవ్వడానికి రైతులు ముందుకు వస్తే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తో మాట్లాడి మీకు అందరికీ ఎకరానికి 30 వేల రూపాయలు చొప్పున మీ ఖాతాల్లో డబ్బులు జమవుతాయని తద్వారా ఈ ప్రాంతానికి పరిశ్రమలు రావడానికి వీలు ఉంటుందని ఉపాధి అవకాశాలు వస్తాయన్నారు. రాబోవు రోజుల్లో దొడగట్ట గ్రామం నుండి చిన్నమంతూరు గ్రామం మధ్యలో కల్వర్టులు పూర్తి చేసి రోడ్డు వేస్తామన్నారు. కార్యకర్తలను ఉద్దేశించి మంత్రి సవిత ఎంపీ పార్థసారధిలో మాట్లాడుతూ మీ రుణం ఎప్పటికీ తీర్చుకోలేదని మమ్ములను మంచి మెజారిటీతో గెలిపించిన మీ అందరికీ శిరసు వంచి నమస్కరిస్తున్నామని గ్రామాలలో అభివృద్ధి చేసి మీ రుణం తీర్చుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఎస్ఈ సురేంద్ర, డిఇ భూపతి, ఏఈ శ్రీనివాసు మూర్తి, ఎంపీడీవో రాంప్రసాద్, తాసిల్దార్ నాగేంద్ర, ఏవో నివేదిత, ఎంఈఓలు వెంకటరమణ, తెదేపా నాయకులు సుబ్బరత్నమ్మ, చంద్రమోళి, జివిపి నాయుడు, మాధవ నాయుడు, రొద్దం నరసింహులు, రామకృష్ణ నరహరి, వెంకటరామిరెడ్డి, టైలర్ ఆంజనేయులు, యు నర్సింహులు, హరీష్ పవన్, శ్రీనాథ్ పవన్, తిరుపాల్, పుల్లప్ప, లింగప్ప, సిద్దన్న, సి గంగాధర్. ఎర్రిస్వామి, సర్పంచులు బాలాజీ, నాగరాజు, మంజు తదితరులు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# అనంత విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో నిలవాలి

**- మొబైల్ వాడకాన్ని తగ్గించి పుస్తకపఠనం, వ్యాయామం, క్రీడలు, కలలపై మక్కువ పెంచుకోవాలి: జిల్లా కలెక్టర్ డా.వినోద్‌కుమార్**




విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రమాణ స్వీకారం చేస్తున్న కలెక్టర్ తదితరులు , కార్యక్రమానికి హాజరైన విద్యార్థుల తల్లిదండ్రులు

**కూడేరు, డిసెంబర్ 7 ప్రభాతవార్త**

కూడేరు మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన తల్లిదండ్రులు, టీచర్లు ఆత్మయ సమావేశంలో జిల్లా కలెక్టర్ డా.వినోద్‌కుమార్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. సైబర్ నేరాలు ఒక సమస్యగామారిందని, అలాగే స్మార్ట్ ఫోన్ల ప్రభావం పిల్లలపై ఆడ మగ తేడా లేకుండా దుష్ప్రభావం ఎక్కువగా ఉందని దీనికి సంబంధించి ఇదివరకు సిఐ రాజు ఇక్కడ అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఇక్కడున్న తల్లిదండ్రులకు, పిల్లలకు ఏ విధంగా అర్థమైందో తెలుసుకునేందుకు సిఐకి కొన్ని ప్రశ్నలు వేయాలనుకుంటున్నానని తెలియజేశారు. మీరు ఇక్కడ జరిగినటువంటి సైబర్ నేరాలు, డ్రగ్స్ గురించి తెలియజేసినవి మన ప్రాంతంలో జరిగిన లేక అమెరికా, ఢిల్లీ, ముంబై, చెన్నై లాంటి ప్రదేశాలలో జరుగుతున్నాయా, డబ్బున్న తల్లిదండ్రుల పిల్లలు, ప్రైవేట్ పాఠశాలల్లో చదివిన పిల్లలు మాత్రమే జరుగుతున్నాయా, ఇలాటి ప్రశ్నలను సిఐని అడగగా దీనికి సమాధానంగా మన సమీపంలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో జరిగిన విషయాలను తెలియజేశారు. అలాగే డబ్బున్న సంపన్నుల బిడ్డలకే కాకుండా డ్రగ్స్‌ను చాలా చౌకగా పదిరూపాయలకు 20 రూపాయలకు, ఇలా దొరికే అవకాశాలు కూడా ఉంటాయని, అలాంటి నేరాలు చేసిన వారు కూడా ఉన్నారని, కావున తల్లిదండ్రులు పిల్లల్లో మార్పును చూడాలని, వారు ఏ విధంగా ప్రవర్తిస్తున్నారో అనుక్షణం పర్యవేక్షించాలని, ఆ బాధ్యతను కేవలం ఉపాధ్యాయులకే కాదు తల్లిదండ్రులకు ఎక్కువగా ఉంటుందని, దీనిని గమనించాలని మీ బిడ్డల బంగారు భవిష్యత్తు కోసం మీ వంతు ప్రయత్నం చేయాలన్నారు. దీనిని గమనించిన రాష్ట్రప్రభుత్వాలు ఇలాంటి సమావేశాలు ఏ ర్పాటు చేసి వారిలో పోలీసు వారిని కూడా భాగస్వాములు చేసే విధంగా చూడాలని, నా వంతు బాధ్యతగా జిల్లా ఎస్పీని ఈ సమావేశాలలో పోలీసు వారి సహకారాన్ని కూడా ఉండేలా చూడాలని తెలియజేశానన్నారు. పిల్లల బంగారు భవిష్యత్తుని సమాజానికి నాశనం చేసేటువంటి విషయకరమైన సైబర్ ఇంటర్నెట్, డ్రగ్స్ లాంటివని తెలియజేశారు. పెన్నోబిళేసు తన కుమారుడి చదువుకి ఆర్థిక సాయం చేయాలని జిల్లా కలెక్టర్ కోరగా 10వ తరగతి ఉత్తీర్ణత చెందిన తర్వాత అనంత ఆణిముత్యాలు ద్వారా ఉన్నత విద్యాకు తోడ్పాటు ఇస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణంలో ఏర్పాటు చేసిన ఆర్ఓఆర్ ప్లాంట్‌ను జిల్లా కలెక్టర్ చేతులు మీదుగా ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ టగప్ వార్ పోటీలను జెండా ఊపి ప్రారంభించారు. ఈ పోటీలో పెన్నోబిలేసుతో కూడిన ఏడు మంది బృందం విజయం సాధించింది. విద్యార్థినీ విద్యార్థుల చేత నిర్వహించబడిన ఉత్తమ ప్రదర్శనలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో తహాశీల్దారు మహబూబ్ బాషా, ఎంపిడిఓ కుళ్లాయిస్వామి, ఎంఈఓ సాయికృష్ణ, సిఐ రాజు, ప్రధానోపాధ్యాయులు శ్రీదేవి, స్కూల్ కమిటీ చైర్మన్ రాము, కమిటీ మెంబర్లు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కలెక్టర్ సార్.. ఐసిడిఎస్ అవినీతి కుంభకోణాలకు చెక్‌పెట్టరూ...

## తవ్వేకొద్దీ వెలుగు చూస్తున్న ఐసిడిఎస్ అక్రమాలు

**- ఆ శాఖలో కొనసాగుతున్న ఆ అధికారి బాసిజం**

**- ప్రభుత్వం మారి ఆరు నెలలు అవుతున్నా వీడని వైఎస్సార్ జపం**
**- నేటికి వైసిపి కాంట్రాక్టర్లుకు కొమ్ము కాస్తున్న వైనం**

**కదిరి, డిసెంబర్ 7, ప్రభాతవార్త**

శ్రీ సత్యసాయి జిల్లాలోని ఐసిడిఎస్ ప్రాజెక్టులో తవ్వేకొద్దీ అవినీతి అక్రమాలు పుట్టగొడుగుల్లా బయటకి పుట్టుకొస్తున్నట్లు సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆ అధికారి విధుల్లో చేరినప్పటి నుండి నేటి వరకూ ఎక్కడ చూసినా అవినీతి మరకలు పూసుకుంటూ వస్తోందన్న అపవాదును మూటకట్టుకున్నారు. ఆ అధికారి ఆగడాలను భరించే నాథుడే లేకపోవడం కొసమెరుపు. ధర్మవరంలో పనిచేస్తున్న కాలంలో అక్కడ ఓ పవర్‌ఫుల్ ప్రజాప్రతినిధి హుకుం జారీతో ఒక్కసారిగా ఎగసిపడి కదిరిలోకి వచ్చి పడినట్లు విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. అక్కడి నుండి రాష్ట్ర ప్రభుత్వం ఐసిడిఎస్ ప్రాజెక్టులను భైపర్‌గేషన్ చేయడంతో సదరు అధికారి సత్యసాయి జిల్లాలోని ఓడీసి ప్రాజెక్టులోకి వచ్చి విధుల్లోకి చేరారు. అప్పటి నుండి నేటి వరకూ ఆ ప్రాజెక్టు అంతా అవినీతి మయమైనట్లుగా ఆరోపణలు గుప్పుమంటున్నాయి. ఈ నేపథ్యంలోనే గత వైసిపి ప్రభుత్వ పాలనలో ఆ పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తూ పరోక్షంగా నాయకుని అవతారం ఎత్తి పోస్టల్ బ్యాలెట్ ఓట్లు వైసిపికి వేయించడంలో కీలకంగా వ్యవహరించినట్లు అప్పట్లు తీవ్ర ఆరోపణలు వచ్చినట్లుగా తెలిసింది. అయినా కూడా ఇప్పటికి తన హవాను యదేశ్చగా కొనసాగించుకుంటూ వస్తూ నేటి వరకూ తను ఆడిందే ఆట పాడిందే పాట అన్న చందాన ప్రాజెక్టులో అవినీతి అక్రమాలకు తెరలేపినట్లుగా తెలుస్తోంది. ఇందులో భాగంగానే ప్రస్తుతం టిడిపి పాలనలో కూడా వైసిపి నాయకులు, కార్యకర్తల కుటుంబాలకు అనుకూలంగా ఉంటూ పరోక్షంగా వారికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తూ తన హవాను కొనసాగిస్తున్నట్లుగా తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే గత ప్రభుత్వ హయాంలో పనిచేసిన కాంట్రాక్టర్లు, ట్రాన్స్‌ఫోర్టర్‌లను తిరిగి కొనసాగించాలనే ఉద్దేశ్యంతోనే శకుని మాయా పాచికలను వేయడానికి తెరలేపారు. ప్రస్తుతం ఉన్న ట్రాన్స్‌ఫోర్టర్‌లకు నష్టాలు వస్తే లక్షల నష్టపోవాల్సి వస్తుందన్న అన్న కుటిల ఎత్తుడలతో ప్రాజెక్టు పరిధిలో ఉన్న లబ్ధిదారులను తక్కువ చూపిస్తూ వారికి నష్టాలు వచ్చేలా వ్యవహరిస్తున్నట్లు బహిరంగంగా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఇందుకు ప్రధాన కారణం కూడా లేక పోలేదు. వాస్తవాలను పరిశీలిస్తే కొత్తగా విధుల్లోకి చేరిన సరఫరా దారులకు ఎదో ఒక సాకు చూపించి వారిని తీవ్రంగా నష్టపరచి వారిని వెళ్లగొట్టి మళ్లీ తనకు అనుకూలమైన పాత సరఫరాదారునికే రంగంలోకి తీసుకురావడానికి ఈ ఎత్తులన్నీ వేస్తున్నట్లు ఆరోపణలు లేకపోలేదు. ఉదాహరణకు ఒక నెలలో అటుకులు, మరో నెలలో బెల్లం, మరో నెలలో రాగి పిండి వంటి సరుకులలో కోత విధించి అనంతరం వాటిని సరఫరా చేసినట్లుగా భారీగా బిల్లులు చేసుకుని కటిక దోపిడీ చేసినట్లుగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అంతే కాక నెలలో మూడు దఫాలుగా సరఫరా చేయాల్సిన కోడిగుడ్లను సైతం తీవ్ర కోతను విధించినట్లు రికార్డులు చెబుతున్నాయి. ఈ ప్రాజెక్టు పరిధిలోని కొన్ని సెంటర్లు వెళ్లి పూర్వాపరాలు విచారిస్తే ఖచ్చితంగా కోడిగుడ్లలో పెద్ద ఎత్తున అక్రమాలు వెలుగు చూస్తాయని పలు ప్రజా సంఘాలు స్పష్టం చేస్తున్నాయి. ఇదిలా ఉండగా సదరు అధికారి చేసిన అవినీతి కుంభకోణాలు ఒక్కొక్కటిగా పాఠకుల ముందుకు తెస్తున్నాము. అమడగూరు మండలంలోని ఓ గ్రామంలో అంగన్‌వాడీ పోస్టుకు సంబంధించి తనకు అనుకూలంగా ఒకే ఒక దరఖాస్తును తీసుకుని మిగిలిన వాటిని తిరస్కరించడంలో ఆ అధికారి తిరకాసు ఎమిటో వాస్తవాలు గ్రహించాలి. ఇందులో అక్షరాలు లక్షలాది రూపాయలు చేతులు మారినట్లుగా విమర్శలు లేకపోలేదు. జరిగిన ఈ అవినీతి తంతుపై ఉన్నతాధికారులు విచారణకు అదేశించగా సదరు అధికారి తన కింది స్థాయి అధికారిపై తాను చేసిన తప్పును ఆమెపై రుద్దడానికి విశ్వప్రయత్నాలు చేయగా అవి బెడిసికొట్టడం కొసమెరుపు. కనీసం కేంద్రాలకు కూడా వెళ్లని ఉద్యోగుల బలహీనతలను ఆసరా చేసుకుని 70 శాతం జీతం ఆ అధికారికి మిగిలిన 30 శాతం జీతం వారికి అని లోపాయికారి ఒప్పందం కుదుర్చుకుని ఈ తంతును కొనసాగించడం పట్ల పలువురు ముక్కున వేలువేసుకుంటున్నట్లు తెలుస్తోంది. నజరానాలు ఇచ్చే వారివైపు కన్నెత్తి కూడా చూడకుండా తన అవినీతి సామ్రాజ్యాన్ని విస్తరింప చేసుకుంటున్నారన్న చర్చ జోరుగా సాగుతోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పిమ్మట వైఎస్సార్ కిట్లను బాలసంజీవని కిట్లుగా పేరు మార్చి ప్రభుత్వం సరఫరా చేస్తోంది. ఇందుకు విరుద్ధంగా ఆ అధికారి వైసిపి ప్రభుత్వంపై ఉన్న మోజు తీరక నేటి వరకూ వైసిపి పేర్లనే కొనసాగి స్తున్నారు. ఇందుకు సంబంధించి బిల్లులు సైతం వైసిపి పేరిటి ఉన్న లోగోలతోనే రావడం కొసమెరుపు. బిల్లులను సైతం యధావిదిగా వైఎస్సార్ పేర్లతోనే కొనసాగించడం పట్ల సదరు అధికారి నిర్లక్ష్యానికి అద్దం పడు తోందని చెప్పవచ్చు. ఇంతటి అవినీతి కుంభకోణాలు తెరవెనుకనుండి చేస్తున్న ఆ అధికారి పై కలెక్టర్ సార్ చొరవ తీసుకుని అవినీతి అక్రమాలపై ఉక్కుపాదం మోపి విచారణ చేపట్టాలని పలు ప్రజా సంఘాలు స్వచ్ఛంద సంస్థలు కోరుతున్నాయి.

# పిల్లలు సత్‌ప్రవర్తన. క్రమశిక్షణ అలవర్చుకోవాలి

**- పిల్లల బంగారు భవిష్యత్తు కోసమే పిటిఎం - జిల్లా కలెక్టర్ చేతన్**



విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్



తల్లిదండ్రులకు ఆటల పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

**చిలమత్తూరు, డిసెంబర్ 7 ప్రభాతవార్త**

విద్యాలయాల్లో గాని ఇళ్లలో గాని పిల్లలు సత్‌ప్రవర్తన అలవర్చుకోవాలని వీటిపై ఉపాధ్యాయులు ముఖ్యంగా తల్లిదండ్రులు పిల్లల నడవడికతో పాటు వారి విద్యపై ప్రత్యేక దృష్టి సారించాలని పిల్లల బంగారు భవిష్యత్తు కోసం నేడు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాశాఖ ఆధ్వర్యంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా మెగా పేరెంట్ టీచర్స్ ఆత్మీయ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ చేతన్ పేర్కొన్నారు. శనివారం ఉదయం చిలమత్తూరు మండలంలోని కోడూరు. కొడికొండన ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో జిల్లా కలెక్టర్ వేర్వేరుగా డిఇఓ కృష్ణయ్యతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మొదట కోడూరు జెడ్‌పిహెచ్ పాఠశాలలో విద్యార్థులు, తల్లిదండ్రులు ఉపాధ్యాయులను కలిసి విద్యా బోధనపై ఆరా తీశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులను ఉత్తమ బావి భారత పౌరులుగా తీర్చి దిద్దడం సమిష్టి బాధ్యతని విద్యార్థుల నడవడికపై తల్లిదండ్రులు ప్రత్యేకంగా దృష్టి సారించాలని విద్యార్థులకు విద్యతోపాటు క్రమశిక్షణ సంస్కారం కూడా నేర్పించాలని కలెక్టర్ సూచించారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థుల్లో దాగి వున్న సృజనాత్మకతను వెలికి తీసి దానికి అనుగుణంగా వారిని ప్రోత్సహించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు అంకిత భావంతో విద్యాబోధన చేయాలన్నారు. అప్పుడే సత్‌ఫలితాలు సాధిస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి, విద్యా ప్రమాణాల స్థాయి మెరుగు పరిచి మరింత నాణ్యమైన విద్య అందించేందుకు తీసుకోవాల్సిన అవసరమైన చర్యలను విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చర్చించుకోవడానికి పేరెంట్స్, టీచర్స్ సమావేశం సరైన వేదికన్నారు. ఈ సమావేశాలు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల స్థాయిని మెరుగుపర్చడానికి ఎంతో దోహదపడతామన్నారు. విద్యాహక్కు చట్టం, జాతీయ విద్యా విధానంలో ప్రభుత్వ పాఠశాల ద్వారా నాణ్యమైన విద్యను అందించేందుకు విద్యా ప్రమాణాల స్థాయి పెంచేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో చర్యలు చేపడుతున్నాయన్నారు. ఎన్నో సంక్షేమ పథకాల అమలు చేస్తున్నాయన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లోనే తమ పిల్లలను చదివించాలని కలెక్టర్ కోరారు. కోడూరు నూతన భవన నిర్మాణానికి 2 కోట్లు మంజూరు చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులకు ఆటల పోటీలు నిర్వహించారు.

# ఉమ్మడి అనంత జిల్లాలో ఘనంగా సాయుధ దళాల పతాక దినోత్సవ నిర్వహణ

**- మాజీ సైనికుల సంక్షేమానికి విరివిగా విరాళాలు ఇవ్వాలని అధికారులు విజ్ఞప్తి**





**అనంతపురం/పుట్టపర్తి: డిసెంబర్ 07, ప్రభాతవార్త బ్యూరో**

మన దేశ రక్షణలో ప్రాణత్యాగం చేసిన సైనికుల కుటుంబాలకు, దేశ రక్షణ కోసం సరిహద్దుల్లో అహర్నిశలు విధులను నిర్వర్తిస్తున్న సైనికులకు మరియు మాజీ సైనికుల సంక్షేమానికోసం సాయుధ దళాల పతాక నిధికి అన్ని వర్గాల ప్రజలు ఉదారంగా, విరివిగా విరాళాలు అందించి ఉమ్మడి జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని, మాజీ సైనికులకు మన పౌర సమాజం అండగా ఉండాలని, చేయూత నివ్వాలని అనంతపురము జిల్లా కలెక్టర్ డా. వినోద్ కుమార్, శ్రీ సత్య సాయి పుట్టపర్తి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ఇరు జిల్లాల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శనివారం ఉమ్మడి జిల్లా సైనిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో సాయిధ దళాల పతాక దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని సైనిక సంక్షేమ శాఖ రూపొందించిన స్టిక్కర్లు, కార్ ఫ్లాగ్స్ , కరపత్రాలను అన్ని వర్గాల ప్రజలకు, అధికారులకు ఉద్యోగులకు , దాతలకు సైనిక సంక్షేమ శాఖ అధికారి తిమ్మప్ప, సిబ్బంది, మాజీ సైనికులు, ఎన్ సీ సీ , ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు పంపిణీ చేసి హుండీ బాక్స్ ల ద్వారా శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ టి ఎస్ చేతన్, అనంతపురము జాయింట్ కలెక్టర్ శివనారాయణ శర్మ, ఇంచార్జి డి ఆర్ ఓ తిప్పే నాయక్, కలెక్టరేట్ సిబ్బంది, నగర వ్యాపారులతో, నగర ప్రజలతో వీధుల్లో తిరుగుతూ హుండీ బాక్స్ ల ద్వారా సాయుధ దళాల పతాక నిధికి విరాళాలను సేకరించి, దాతలకు కృతజ్ఞతలను తెలిపారు. అలాగే సాయుధ దళాల పతాక దినోత్సవం ప్రాధాన్యత, సైనిక సంక్షేమ నిధికి విరాళాల సేకరణ అంశాలపై జిల్లా సైనిక సంక్షేమ అధికారి తిమ్మప్ప ఈ సందర్భంగా శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్, అనంతపురము జాయింట్ కలెక్టర్ లకు వివరించి కరపత్రాలను అందించి, విరాళాల సేకరణకు వారి సహకారాన్ని కోరారు. శ్రీ సత్య సాయి జిల్లా కోడూరు ప్రభుత్వ పాఠశాలలో శనివారం నాడు ఒక అధికారిక కార్యక్రమానికి హాజరయిన జిల్లా కలెక్టర్ టి ఎస్ చేతన్ ను ఉమ్మడి జిల్లా సైనిక సంక్షేమ శాఖ అధికారి పి. తిమ్మప్ప కలిసి, పుష్పగుచ్ఛం అందించి, సాయుధ దళాల పతాక స్టిక్కర్ ను అందించి, కలెక్టర్ నుండి విరాళాన్ని సేకరించారు. అలాగే అనంతపురము జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ శివనారాయణ శర్మను కలిసి, పుష్పగుచ్ఛం అందించి, సాయుధ దళాల పతాక స్టిక్కర్ ను అందించి, జాయింట్ కలెక్టర్ , ఇంచార్జ్ డి ఆర్ ఓ తిప్పే నాయక్ లను కలిసి వారి నుండి విరాళాలను సేకరించిన ఉమ్మడి జిల్లా సైనిక సంక్షేమ శాఖ అధికారి పి. తిమ్మ ప్ప, కార్యాలయ సిబ్బంది గిరీష్, మాజీ సైనిక సంఘం నాయకులు కెప్టెన్ షేకన్న, విశ్వేశ్వర రావు, మాజీ సైనికులు, ఎన్ సీ సీ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెండు జిల్లాల కలెక్టర్లు, అనంతపురము జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలోని ప్రజలు సాయుధ దళాలలో పనిచేస్తున్న సైనికులకు సంఘీభావాన్ని ప్రకటించి మాజీ సైనికుల పునరావస కార్యక్రమంలో అమరులైన వీర జవాన్లకు, వితంతువులకు వారి కుటుంబ సభ్యులకు ఆదుకునే క్రమంలో ఉదారంగా ప్రజలు విరాళాలు అందించవలసిందిగా కోరారు. మన దేశ సాయుధ దళాలు యుద్ధ సమయంలోను, శాంతి సమయంలోను దృఢ సంకల్పము మరియు ఏకాగ్రతతో దేశసేవ చేస్తున్నారని, మాతృదేశం కొరకు అసువులు బాసిన వీర సైనికులు వారి వితంతువులు, కుటుంబ సభ్యులపై దేశ ప్రజల బాధ్యతను ఈ పతాక దినోత్సవం గుర్తు చేస్తుందని వారు పేర్కొన్నారు. ఎంతో ధైర్యముతో మాతృభూమికై తమ ప్రాణాలను అర్పించిన వీర జవాన్లకు భారతదేశ ప్రజలందరూ నివాళులు అర్పించే దినం సాయుధ దళాల దినోత్సవం అని వారు అన్నారు. ముఖ్యంగా

మిగతా 4లో..

# హంద్రీ నీవా ఆఫీస్ ఎదుట సిపిఐ నిరసన

**- హంద్రీనీవా కాలువ లైనింగ్ పనులు వెంటనే ఆపాలి - కాలువ సామర్థం పదివేల క్యూసెక్కులు పెంచాలి**

**అనంతపురం , డిసెంబర్ 07: (ప్రభాతవార్త బ్యూరో**

హంద్రీనీవా సుజల స్రవంతి పథకం ప్రధాన కాలువ లైనింగ్ పనులను వెంటనే ఆపాలని, కాలువ సామర్థ్యాన్ని పదివేల క్యూసెక్కులకు పెంచాలని పెంచాలని డిమాండ్ చేస్తూ శనివారం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో రైతులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతపురంలోని హంద్రీ నీవా కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించి సమస్యను అధికారం దృష్టికి తీసుకెళ్లారు. రాప్తాడు నియోజకవర్గం కార్యదర్శి రామకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి చిరుతల మల్లికార్జున హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీడిపల్లి నుండి లైనింగ్ చేయడం అంటే జిల్లాను ప్రజానీకానికి రైతాంగానికి తీవ్ర అన్యాయం చేసినట్లని, జిల్లాకు వరప్రదాయినిగా ప్రాజెక్టు ఉందని, కరువుతో అల్లాడుతున్న జిల్లాకు హంద్రీనీవా ద్వారా తాగునీరు సాగునీరు అందించేందుకు జిల్లా యంత్రాంగం డిజైన్ చేశారన్నారు. ప్రస్తుతం వస్తున్న నీరు వల్ల త్రాగునీరుతో పాటు భూగర్భ జలాలు పెరిగి బోరుబావులకు క్రింద ఆయకట్టుకు నీరు వస్తుంది అన్నారు ప్రస్తుతం వస్తున్న 40 టి ఎం సి లకు ఉన్న కాలువను కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంలో పదివేల క్యూసెక్కులకు కాలువను పెంచుతామని హామీ ఇచ్చారన్నారు ఈ హామీని కూటమి ప్రభుత్వం అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంలో ఇచ్చిన హామీని పక్కన పెట్టి హంద్రీనీవా కాలువను కేవలం లైనింగ్ చేయడం వల్ల జిల్లా రైతులు, ప్రజలు తీవ్ర ఆందోళన గురవుతున్నారు అన్నారు. ఇప్పటికీ ఇంకా ఆయకట్టు నీరు ఇవ్వకుండా కేవలం కాలువకు మాత్రమే నీరు ఇస్తున్నారు అన్నారు. హంద్రీనీవా ప్రధాన కాలువసామర్థ్యము పదివేల క్యూసెక్కుల కి పెంచాలన్నారు .ఇప్పటికైనా ప్రజాపతినిధులు జోక్యం చేసుకొని రైతాంగాన్ని ఆదుకోవాలని లేని పక్షంలో ఉద్యమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు ఈ కార్య క్రమంలో సిపిఐ శ్రీకాంత్,సనప రామకృష్ణ, దుర్గాప్రసాద్, మన్నిల వెంకట రాముడు , నగేష్ ,వేణు , రసూల్ రఫీ ఆంజనేయులు, రాజు, తదితరులు పాల్గొన్నారు .




నిరసన తెలియజేస్తున్న దృశ్యం

## తిరుమలకు కాలినడకన 350 మంది పాదయాత్ర ప్రారంభించిన టిడిపి ప్రముఖులు



పాల్గొన్న ఎమ్మెల్యే రాజు, గుండుమల తదితరులు

**హిందూపురం డిసెంబర్ 7 ప్రభాతవార్త**

హిందూపురం తిరుమల పాదయాత్ర భక్త బృందం ఆధ్వర్యంలో ప్రతి ఏటా లాగానే హిందూపురం నుంచి ఈసారి కూడా శనివారం పాదయాత్ర ప్రారంభించారు. స్థానిక పేట వెంకటేశ్వర స్వామి దేవాలయంలో పాదయాత్ర బృందం భాస్కర్ తదితరుల నేతృత్వంలో జరిగిన ప్రత్యేక పూజల్లో మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండమల తిప్పేస్వామి, టిడిపి జిల్లా అధ్యక్షులు వడ్డే అంజనప్ప ముఖ్య అతిథులుగా హాజరై జెండా ఊపి యాత్ర ప్రారంభించారు. 300 కిలోమీటర్ల మేర పాదయాత్ర చేసి తిరుమలకు ఈనెల 14న చేరుకోనున్నట్లు భక్త బృందం సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు సుబ్రహ్మణ్యం, కృష్ణారెడ్డి, ఎమ్మెల్యే పిఎ బాలాజీ, కౌన్సిలర్ రమేష్, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ ఆనంద్, అశ్వర్థరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ వైద్య సదస్సులో డాక్టర్ కేశవులు



హాజరైన డా. కేశవులు తదితరులు

**హిందూపురం డిసెంబర్ 7 ప్రభాతవార్త**

ఒరిస్సా రాష్ట్రం భువనేశ్వర్ లో జరిగిన జాతీయ స్థాయి చిన్న పిల్లల వైద్య సదస్సులో హిందూపురం నుంచి ప్రముఖ చిన్న పిల్లల వైద్య నిపుణులు, ప్రభుత్వ ఆసుపత్రి రిటైర్డ్ సూపరిండెంట్ డాక్టర్ కేశవులు హాజరయ్యారు. అఖిలభారత చిన్నపిల్లల వైద్య సమాఖ్య ఎగ్జిక్యూటివ్ బోర్డు సమావేశం నిర్వహించారు. సమాఖ్య కేంద్ర కార్యవర్గ సభ్యుడుగా ఉన్న కేశవులు ఆంధ్రప్రదేశ్ తరపున పాల్గొని చిన్నపిల్లల వైద్య విధానాలలో ఆధునిక శాస్త్ర సాంకేతిక జోడించి చికిత్స అందించే అంశాలపై కీలక ఉపన్యాసం చేశారు.

## లింగ నిర్ధారణ చట్టంపై ప్రజలకు అవగాహన కలిగించాలి - ఆర్డీవో

**కళ్యాణదుర్గం, డిసెంబర్ 7 ప్రభాతవార్త**



లింగ నిర్ధారణ చట్టంపై సలహా కమిటీ సమావేశంలో ప్రసంగిస్తున్న ఆర్డిఓ వసంత బాబు

గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చట్టం గురించి ప్రజల్లో అవగాహన తీసుకురావాలని కళ్యాణదుర్గం ఆర్డీవో వసంత బాబు పేర్కొన్నారు. శనివారం స్థానిక రెవిన్యూ డివిజన్ కార్యాలయంలో నిర్ధారణ చట్టం అమలు సలహా కమిటీ సమావేశం ఆర్డిఓ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ లింగ వివక్ష నిర్మూలిస్తే లింగ నిర్ధారణ నిషేధ చట్టం సమూలంగా అమలవుతుందని చెప్పారు ప్రజల్లో ఆడ,మగ సమానం అనే భావన తీసుకురావాలని, దానికై అవగాహన సదస్సులు నిర్వహించాలని చెప్పారు. ఫార్మసీ దుకాణాల్లో విచ్చలవిడిగా వైద్యుల చీటీలు లేకుండానే గర్భ స్రావ మందుల అమ్ముతున్నారని, తద్వారా చట్ట విరుద్ధ అబార్షన్ జరుగుతున్నాయని సమావేశంలో సలహా కమిటీ సభ్యులు అభిప్రాయపడ్డారు. మందుల దుకాణం అసోసియేషన్ లతో సమావేశం నిర్వహించి, వారికి లింగ నిర్ధారణ నిషేధ చట్టం గురించి అవగాహన కల్పించాలని సమావేశంలో తీర్మానించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ, వైద్యశాఖ సమన్వయంతో పనిచేసి గర్భస్థ లింగ నిర్ధారణ నిషేధ చట్టం పటిష్టంగా అమలు చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సలహా సంఘం డాక్టర్. రవి శంకర్ ప్రోగ్రాం అధికారి డాక్టర్. రాజేష్, సిడిపిఓ ప్రసన్న భారతి, ఎన్జీవో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాధవ్, ఆరోగ్యంవిద్య అధికారి లక్ష్మీనారాయణ, ఆర్డిటి ప్రతినిధులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో ఘనంగా తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం

**రాయదుర్గం టౌన్ డిశంబర్ 07 (ప్రభాత వార్త)**



ఉపాధ్యాయులకు బహుమతులు అందిస్తున్న పోరాళ్ల శిల్ప

పట్టణంలో కళ్శీమఠం హై స్కూల్ నందు ఏర్పాటు చేసిన ఉపాధ్యాయు లు తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశము నకు ముఖ్యఅతిథిగా మునిసిపల్ చైర్ పర్సన్ శ్రీమతి పోరాళ్ళు శిల్ప పాల్గొనడం జరిగినది. ముందుగా విద్యార్థుల తల్లులకు ముగ్గుల పోటీలు, తండ్రులకు ఆహ్లాదకరమైన పోటీలు నిర్వహించి గెలిచిన మొదటవ,రెండవ, మూడవ, స్థానాలకు బహుమతులు అందజేశారు. చైర్పర్సన్ మాట్లాడుతూ విద్యార్థుల పట్ల అధ్యాపకులు శ్రద్ధ చూపాలని మరియు అలాగే తల్లిదండ్రులు కూడా మీ పిల్లల పట్ల శ్రద్ధ వహించాలని ఎప్పటికప్పుడు మీ పిల్లల చదువు పట్ల శ్రద్ధ చూపాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి పాఠశాల కమిటీ చైర్మన్ పార్వతి, వైస్ చైర్మన్, కో ఆప్షన్ నెంబర్ సోమ రవి, ప్రధానోపాధ్యాయులు రవి బాబు, వార్డు ఇంచార్జ్ పోరాళ్ళు శివ, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగినది.

## టిడిపి కార్యకర్త కుటుంబానికి 10 వేల ఆర్థిక సాయం

**కళ్యాణదుర్గం రూరల్ డిసెంబర్ 7 ప్రభాతవార్త.**



పది వేల రూపాయలు నగదు అందజేస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం మండలం కొత్తూరు గ్రామానికి చెందిన ఊరుబావి రామన్న భార్య ఊరుబావి లక్ష్మీ దేవి అనారోగ్యం తో మృతి చెందింది. విషయం తెలుసుకున్న కళ్యాణదుర్గం శాసన సభ్యులు అమిలినేని సురేంద్ర బాబు స్పందించారు. ఆయన ఆదేశాల మేరకు గ్రామ పెద్దలు మోరెపల్లి మల్లికార్జున, పాపం పల్లి రామాంజినేయులు ఆధ్వర్యంలో ఆ కుటుంబానికి స్థానిక నాయకులు వెళ్లి పరామర్శించి 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. భవిష్యత్ లో పార్టీ అన్ని విధాలా తోడు ఉంటుందని వారికి భరోసా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రామన్న కుటుంబ సభ్యులు టిడిపి నాయకులకు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు కి కృతజ్ఞతలు తెలిపారు.

## రాయలసీమకు ప్రాధాన్యత ఇవ్వండి

**హిందూపురం టౌన్ డిసెంబర్ 07 ప్రభాతవార్త**



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న శ్యామ్ కిరణ్

రాష్ట్ర బడ్జెట్, నీటి ప్రాజెక్టుల ఏర్పాటు, తదితర అంశాలలో రాయలసీమకు ప్రాధాన్యత కల్పించాలని పీసీసీ మెంబర్ శ్యామ్ కిరణ్, హిందూపురం రాజకీయ ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు ఈ మేరకు శనివారం హిందూపురం ప్రెస్క్లబ్లో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా శ్యామ్ కిరణ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాయలసీమ ప్రాంతానికి చెందిన వాడైనా ఇక్కడ అభివృద్ధి ఏమాత్రం జరగడం లేదని రాష్ట్ర బడ్జెట్లో రాయలసీమకు తగిన ప్రాధాన్యత ఇవ్వలేదని అన్నారు హిందూపురం ప్రాంతంలో ఉన్న జయమంగళ, పెన్నా నదులలో నీరు వృధాగా వెళుతోందని ఈ నీటిని సోమందేపల్లి మండలం పందిపర్తి వద్ద ఒక ప్రాజెక్టు తరహా ఏర్పాటు చేసి నీటిని నిల్వ ఉంచితే ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు రాజకీయ ఐక్యవేదిక ఆధ్వర్యంలో జనవరి మాసంలో రాయలసీమకు జరుగుతున్న అన్యాయంపై భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయనున్నట్లు ఈ సందర్భంగా శ్యామ్ కిరణ్ తెలిపారు ఈ సమావేశంలో శంకర్ తదితరులు పాల్గొన్నారు .

## విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

**హిందూపురం టౌన్ డిసెంబర్ 07 ప్రభాతవార్త**



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈఓ గంగప్ప

విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని హిందూపురం ఎంఈఓ గంగప్ప అన్నారు. పేరెంట్స్ టీచర్ సమావేశం సందర్భంగా శనివారం మండల వ్యాప్తంగా ఉన్న ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత, కేజీబీవీ, రెసిడెన్షియల్ ప్రతి పాఠశాలలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి గంగప్ప పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు విద్యార్థులు బాగా చదివి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు అనంతరం పాఠశాల ఆవరణలో సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడా పోటీలు, ముగ్గుల పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన వారికి ఎంఈఓగంగప్ప చేతులమీదుగా బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో విద్యార్థులు,తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం

**కళ్యాణదుర్గం రూరల్ డిసెంబర్07 ప్రభాతవార్త**



విద్యార్థుల తల్లులకు రంగవల్లి నిర్వహిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం మండలం నారాయణపురం గ్రామం లో జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల నందు శనివారం రోజున ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నటువంటి మెగా తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల సమావేశం కనుల పండుగగా జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి లలితమ్మ మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తుకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు.. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ పిల్లల ప్రగతి, విద్యకు ప్రభుత్వం చేస్తున్నటువంటి కృషిని అభినందించారు. పాఠశాల నందు తల్లిదండ్రులకు రంగవల్లి పోటీలు మరియు తగ్గాఫ్ మొదలైన, సాంస్కృతిక కార్యక్రమాలు, నిర్వహించారు అనంతరం పిల్లల ప్రగతి పత్రాలను తల్లిదండ్రులకు అందజేశారు. ఈ సందర్భంగా రంగవల్లి మరియు తగ్గప్ పోటీల్లో, గెలిచిన విద్యార్థుల తల్లిదండ్రులకు చైర్మన్ సుగుణ వెంకటేష్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు ఎస్ఎంసి చైర్మన్ ఏ సంజీవరెడ్డి , వైస్ చైర్మన్ బి విజయమ్మ గ్రామ పెద్దలు మల్లయ్య నాగరాజు రమేష్ మరియు సచివాలయ వైద్య సిబ్బంది గ్రామ సచివాలయ మహిళా పోలీస్ పాఠశాల తల్లిదండ్రులు, స్థానిక నాయకులు మరియు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా స్కూల్ కమిటీ సమావేశం

**బ్రహ్మసముద్రం డిసెంబర్ 7 ప్రభాతవార్త**



కార్యక్రమంలో మాట్లాడుతున్న పీడి సలీం భాష

మండల వ్యాప్తంగా విద్యాశాఖ మంత్రి లోకేష్ ఆదేశాల మేరకు పాఠశాలల్లో తల్లిదండ్రుల సమావేశం పండగ వాతావరణం లో నిర్వహించారు మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో ఎస్ఓ మహాలక్ష్మి అధ్యక్షతన ఘనంగా తల్లిదండ్రులకు సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పీడి సలీం భాష మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం లోనే సమాజంలో జరుగుతున్న బాల్య వివాహాలపై అవగాహన పెంచుకొని 18 సంవత్సరాలు పూర్తయినంతవరకు పెళ్లిళ్లు చేసుకోకుండా అవగాహన పెంచుకోవాలని అన్నారు తల్లిదండ్రులు చిన్న వయసులోనే విద్యార్థులకు పెళ్లిళ్లు చేయకుండా వారి భవిష్యత్తు కాపాడాల్సిన బాధ్యత ప్రతి తల్లిదండ్రుల పైన ఉందని అన్నారు అనంతరం ఎస్సై నరేంద్ర కుమార్ మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల విద్యార్థులకు తల్లిదండ్రులకు సందేశం ద్వారా అవగాహన కల్పించారు. అనంతరం మండలంలోని పాల వెంకటాపురం హైస్కూల్లో జరుగుతున్న తల్లిదండ్రులకు సమావేశం కు హాజరైన పీడి విద్యార్థులకు అవగాహన కల్పించారు అనంతరం తెలుగుదేశం పార్టీ కన్వీనర్ పాల బండ్ల శ్రీరాములు ప్రభుత్వం విద్యార్థులకు అనేక సౌకర్యాలుకల్పిస్తున్నారని విద్యార్థులు ఉన్నతవిద్యలు అభ్యసించి సమాజంలో మంచి పేరు తెచ్చుకోవాలని విద్యార్థి దశ నుండే సమాజంలో జరిగే వాటిని గ్రహించి ముందుకుసాగాలని అన్నారు. మండలంలోని గొంచిరెడ్డిపల్లి పాఠశాలలో పాఠశాలలో జరిగిన సమావేశంకు ముఖ్య అతిథిగా మాజీ ఎంపీపీ మంజులవనూరు స్వామి పాల్గొని విద్యార్థులకు తల్లిదండ్రులకు అనేక సూచనలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నందకిషోర్ ఎంఈఓ ఓబుళపతి కృష్ణా నాయక్ ఏపీవో పండరీష్ మండల వ్యాప్తంగా అన్ని పాఠశాలలోని విద్యార్థుల తల్లిదండ్రులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ముగిసిన చేపలచెరువు వేలంపాట

**గుడిబండ డిసెంబర్ 7 ప్రభాతవార్త:**

మండల పరిధిలోని కరికెర, రాళ్ళపల్లి పంచాయతీలలోని చెరువులలో చేపలు పెంపకానికి ఈఓఆర్డి నాగరాజునాయక్, సర్పంచ్ లు గౌరమ్మ, లక్ష్మీనారాయణ పంచాయతీ కార్యదర్శులు దాదా ఖలందర్, పరిపూర్ణాచారి ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహించారు. ఈ క్రమంలో కరికెర చెరువును గిరిష్ అనే వ్యక్తి అత్యధికంగా లక్ష రూపాయలకు,హిరేతుర్పి చెరువు చిత్తప్పకు 37 వేలకు రాజబండ చెరువు దాసప్ప 45 వేలకు,మదిగుబ్బ చెరువు ఈరాలప్ప లక్షా యాభై మూడు వేల రూపాయలకు వేలంపాట పాడి చేపల పెంపకానికి చెరువులను దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో తిమ్మేగౌడ్, నజీర్,దాసరపల్లి నాగరాజు,చంద్రప్ప, చిత్తయ్య, రవిస్వామి, అనంతరాజు, వరప్రసాద్,జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల పంటల నమోదు సద్వినియోగం చేసుకోవాలి

**బ్రహ్మసముద్రం డిసెంబర్ 7 ప్రభాతవార్త**



కార్యక్రమంలో మాట్లాడుతున్న దృశ్యం

మండలంలోని వేపులపర్తి ఆర్ బి కే లో శనివారం రైతు సేవా కేంద్రం నందు రైతులకు పంటల బీమా పైన అవగాహన సదస్సు నిర్వహించటం జరిగింది . ఉద్యాన పంటలు అయినా వాతావరణం కింద టమాటా పంటకు ఎకరాకు 1600/ ప్రీమియం రైతు చెల్లించాలి, అదేవిదంగా మామిడి పంట 5 సంవత్సరాల పైన ఉన్న వాటికి ఎకరాకు 1650/ ప్రీమియం చెల్లింపు చేయాలి అని జిల్లా కోఆర్డినేట్ దాస్ రైతులకు తెలియజేశారు. దిగుబడి ఆధారంగా వేరుశెనగ ,జొన్న,మొక్కజొన్న, వరి, శనగలు పంటకు బీమా ఉంది అని తెలియజేశారు అదే విధంగా గ్రామ ఉద్యాన సహాయకులు మాట్లాడుతూ పంట వేసిన రైతులందరూ తప్పకుండా ఈ పంట నమోదు చేసుకోవాలి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ దాస్ సార్,మండల కో ఆర్డినేటర్ వెంకటేషులు, హుస్సేన్ పీర్ గారు, మండల వ్యవసాయ విస్తరణ అధికారి నంద కిరణ్,గ్రామ ఉద్యాన సహాయకులు సి. ముజవీర్ భాష ,గ్రామ రైతులు పాల్గొన్నారు.

## నిండు జీవితాలను నాశనం చేసుకోవద్దు - సీఐ వెంకటరమణ

**గుమ్మఘట్ట, డిసెంబర్ 07 ప్రభాతవార్త:**




సమావేశంలో మాట్లాడుతున్న సీఐ వెంకటరమణ

డ్రగ్స్ రహిత సమాజం కోసం అందరం కలిసికట్టుగా ముందుకు అడుగేద్దామని రాయదుర్గం రూరల్ సీఐ వెంకటరమణ, గుమ్మఘట్ట ఎస్సై ఈశ్వరయ్య పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని బిటిపి కస్తూరిభాగాంధీ బాలిక విద్యాలయంలో ప్రిన్సిపల్ షబానా బేగం అధ్యక్షతన టీచర్స్ పేరెంట్ మీటింగ్ నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా హాజరైన సీఐ వెంకటరమణ, ఎస్సై ఈశ్వరయ్య అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులలో అవగాహన కల్పించడానికి సమావేశాలు నిర్వహిస్తున్నామన్నారు. యువత ఎక్కువగా గంజాయి, డ్రగ్స్ కు అలవాటుపడి తమజీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు. టెక్నాలజీ పెరుగుతున్న కొద్దీ సెల్ఫోన్లు వాడకం పెరిగిందని, మంచికి మాత్రమే వినియోగించేలా తల్లిదండ్రుల పర్యవేక్షణ ఉండాలన్నారు. నేటి పరిస్థితుల్లో సైబర్ నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలని,సైబర్ నేరస్తుల వలలో చిక్కుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఉద్యోగాల పేరున మోసాలు, ఆన్లైన్లో అరెస్టు చేస్తామని నకిలీల బెదిరింపులు ఇలా సైబర్ మోసాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఫోక్సో చట్టం గురించి తెలియజేశారు. పిల్లలు క్రమశిక్షణతో మెలిగేలా చూడాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ సందర్భంగా కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో పండుగ వాతావరణం నెలకొంది. రంగవల్లులు, ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ షబానాబేగం, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి బిటిపి చిన్న కృష్ణ, స్కూల్కమిటి ఛైర్మెన్ మహాలక్ష్మి, పగాకుల వెంకటరెడ్డి, బెస్త మూర్తి, శివ, రవిచంద్ర, పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వైసిపి నియోజకవర్గ ఆర్టిఐ అధ్యక్షునిగాకిరణ్

**కంబదూరు, డిసెంబర్ 7 ప్రభాతవార్త**



కిరణ్ను సన్మానిస్తున్న దృశ్యం

వైఎస ఆర్సిపి అనుబంధ విభాగంలో కళ్యాణదుర్గం నియోకవర్గ ఆర్టిఐ అధ్యక్షునిగా కంబదూరు కిరణ్ నియమించబడ్డారు. దీంతో స్తానిక వైసీపీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ శనివారం ఆయనను శాలువా పూలమాలతో సన్మానించారు. అనంతరం కిరణ్ మాట్లాడుతూ.. ఆర్టిఐ అధ్యక్షుడు ఎంపికకు సహకరించిన మండల నాయకులకు, సమన్వయ కర్త తలారి రంగయ్యకు కృతజ్ఞతలు తెలియజేశారు. రానున్న రోజుల్లో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలోవైసీపీ నాయకులు మల్లేష్, రామస్వామి, శివ ప్రసాద్, మల్లికార్జున, గోపి, రాజు, ప్రవీన్, శ్రీకాంత్, శ్రీధర్, పాల్గొన్నారు.

## ఆపన్న హస్తం అందిస్తున్న హిదువులు రూ.52వేలు ఆర్థిక సాయం

**కణేకల్లు, డిసెంబర్ 07 ప్రభాతవార్త:**



బాధితురాలికి ఆర్థిక సహాయం అందిస్తున్న అపన్న హస్తం హిందువులు

కణేకల్లు గ్రామంలోని రామ్నగర్ ఏరియాలో గల ఒక హిందూ పేద కుటుంబానికి చెందిన వారింట్లో ఎనిమిదో తరగతి చదువుతున్న పాపకు గుండె సంబంధిత వ్యాధి ఉందని, వైద్య ఖర్చులకు కణేకల్లు విశ్వహిందూపరిషత్ మరియు బజరంగ్దళ్ మరియు రామనగర్ రామాలయ నిర్మాణ కమిటి సభ్యులు మరియు హిందూ బంధువులు అందరూ తమ వంతు సహకారంతో రూ.52వేలు నగదును విశ్వహిందూ బజరంగదళ్ సభ్యులు రవిస్వామి, దత్తా తిప్పేస్వామి, బాధిత రాలి కుటుంబానికి అందించారు.

## వైభవంగా శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి రథోత్సవం

**కళ్యాణదుర్గం, డిసెంబర్ 7 ప్రభాతవార్త**



శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి బ్రహ్మరథోత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

పట్టణంలో వెలసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయంలో షష్టి సందర్భంగా అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక అలంకరణలతో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతి పూజ నవగ్రహ పూజ,శాంతి హోమం, పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఉత్సవ విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో మంగళ వాయిద్యాల నడుమ రథోత్సవ వేదిక వద్దకు ఊరేగింపుగా తీసుకువచ్చారు. అనంతరం వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఉత్సవ ప్రతిమను అలంకరించిన రథములో ప్రతిష్టించారు. అనంతరం మంగళ హారతులు ఇచ్చి బ్రహ్మరథోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రథోత్సవానికి హాజరైన భక్తులు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి నామస్మరణతో రథాన్ని లాగారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహిళలు పరస్పరం వాయినాలు ఇచ్చి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి రథోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుండి ఆర్యవైశ్యులు, భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. రథోత్సవం సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీసులు ట్రాఫిక్ కట్టడి చేశారు.

## ఘనంగా రామ మందిర నిర్మాణం భూమిపూజ

**డి.హీరేహాళ్, డిసెంబర్ 07 ప్రభాతవార్త:**



రామ మందిర నిర్మాణం భూమి పూజ కార్యక్రమ దృశ్యం

రాయదుర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులతో కలిసి రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప అయోధ్య సీతారాముల నూతన దేవాలయం నిర్మాణం భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. శనివారం రాయదుర్గం పట్టణ సమీపంలోని బిటిపి లేఔట్లో ఘనంగా చేపట్టిన నూతన దేవాలయ నిర్మాణం భూమి పూజకు ఆలయ కమిటి ఆహ్వానం మేరకు ఆ సేవా సమితి ఉపాధ్యక్షుడు మలకన్న సభ్యులతో కలిసి ఈ భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. నూతన దేవాలయం కమిటి సభ్యులు బంగి ఉమాశంకర్, కిందింటి గోపాల్, కూడ్లిగి నాగరాజు, బంజి ఓబయ్య, అందేపల్లి ఆంజినేయులు, మన్నే కోట ఆంజినేయులు ఇతర కమిటి సభ్యుల పిలుపుమేరకు ఆయన ఈ కార్యక్రమంలో పాల్గొని భూమిపూజ చేసి ఎమ్మెల్యే కాలవతో కలిసి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు, భార్యభర్తలు, అన్నదమ్ములు, సాటటి మనుషుల మధ్య ఉండాల్సిన బంధాలు బాంధవ్యాలు, ఆప్యాయతలు తెలిపిన మహానుభావుడు రాముడు మానవుడైనప్పటికి దేవుడుగా కొలవబడుతున్నాడని ఆయన తన అభిప్రాయం వ్యక్తం చేశారు. అంతేకాకుండా రాజ్యపాలన ఎలా చేయాలన్న విధి విధానాలను సమాజానికి తెలలియపరించిన మహోన్నతమైన రాజనీతజ్ఞుడని ఆయన తెలిపారు. ఈ విషయాలన్నీ సమాజానికి అందించిన మహర్షి వాల్మీకి కుల మతాలకు అతీతంగా మానవులంతా సమానమని అప్పటికే తెలిపారని, నేడు మనం వాటిని పాటించాల్సిన ధర్మం ఉందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఆ సేవా సమితి సభ్యులు అజయ్టైలర్ రఘు, సిద్దలింగప్ప, మిత్రులు గాజుల బీమరాజులు, లక్ష్మీనారాయణ హమాలి యూనియన్ సంఘం సభ్యులు గొల్ల బండి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎట్టకేలకు సర్పంచు ఇంటికి తాళాలు తెరిపించిన తహశీల్దార్

**లేపాక్షి, డిసెంబర్ 7 ప్రభాతవార్త**



సర్పంచు నేత్రావతి ఇంటి తాళం తెరిపించిన దృశ్యం

మండల పరిధిలోని సిరివారం గ్రామ సర్పంచు నేత్రావతి ఇంటికి ఆమె మామ జయన్న తలాలు వేసి సర్పంచుతో పాటు ఇద్దరు ఆడపిల్లలను ఇంటి నుండి గెంటివేసిన సంఘటన విదితమే. ఈ విషయాన్ని పత్రికల ద్వారా తెలుసుకున్న తహశీల్దార్ సౌజన్యలక్ష్మి స్పందించి శనివారం ఉదయం ఇంటి తాళాలను తెరిపించి సర్పంచుకు అప్పగించారు. వివరాల్లోకి వెళితే సర్పంచు నేత్రావతి భర్త శ్రీనివాసులు చనిపోయిన తరువాత నేత్రావతి కుటుంబాన్ని అత్తమామలు పలు రకాలుగా హింసించారు. ఈ నేపథ్యంలో నీకు భాగం లేదని నేత్రావతి నివసిస్తున్న ఇంటికి తాళం వేశారు. చివరికి మరుగుదొడ్డికి కూడా తాళాలు వేశారు. సర్పంచు నేత్రావతి కుటుంబం వీధినపడింది. ఈ విషయం సామాజిక మాధ్యమాల్లో హల్చల్ కావడంతో రెవెన్యూ సదస్సులో తహశీల్దార్ ఆదేశాల మేరకు విఆర్ఓ సుదర్శన్ సర్పంచు ఇంటికి వెళ్లి తాళాలు తీపించి సర్పంచు నేత్రావతికి అప్పగించారు. దీంతో కథ సుఖాంతమైంది. సర్పంచుకు ఉమ్మడి కుటుంబ ఆస్తుల విషయమై భాగపరిష్కారం సమస్యలు వున్నందున వారు ఇంటికి తాళం వేసి గొడవపడుతున్నారని ఈ విషయమై ఆ గ్రామ రెవెన్యూ అధికారి, గ్రామ పెద్దల సహకారంతో వారితో చర్చించి పిత్రార్జిత ఆస్తిలో కుమారులు, కుమార్తెలకు సమాన హక్కు వుందని కావునా మీరు అందరూ కలిసి కుటుంబసమస్యను పరిష్కారం చేసుకోవాలని సూచించగా అందుకు వారు సమ్మతించి ఇంటికి వేసిన తాళం తొలగించి గ్రామ సర్పంచును ఇంటిలోకి వారి కుటుంబసభ్యుల సమక్షంలో పంపడం జరిగిందని ఇకపై భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా వారిని హెచ్చరించినట్లు తహశీల్దార్ తెలిపారు.

## క్రీడాకారులకు ప్రోత్సహం అందిస్తాం..

**- క్రీడా పరికరాల కొనుగోలుకు రూ.40వేలు విరాళం**

**- ఎమ్మెల్యే అమిలినేని సురంపద్రబాబు స్పూర్తితో ముందుకెళ్తా**

**- అఖిలభారత జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు కుబేర్ యాదవ్**

**శెట్టూరు, డిసెంబర్ 7 ప్రభాతవార్త**



సమావేశంలో మాట్లాడుతున్న అఖిలభారత జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు కుబేర్ యాదవ్

క్రీడాకారులకు ప్రోత్సాహం అందిస్తానని అఖిల భారత యాదవ సంఘం అధ్యక్షులు కుబేర యాదవ్ అన్నారు. రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి విద్యా ఐటి శాఖ మంత్రి నారాలోకేష్ పిలుపు మేరకు కళ్యాణదుర్గం నియోజకవర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు ఆశీస్సులతో శనివారం యాటకల్లు జిల్లా ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు చంద్రమౌళి అధ్యక్షతన మెగా పేరెంట్స్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచు ఈరన్న, అఖిలభారత జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు కుబేర యాదవ్, స్కూల్ కమిటీ చైర్మన్ జయరాములు, యాటకల్లు వైస్ సర్పంచు శివమూర్తి, ఎస్ఎంసి వైస్ చైర్మన్ శివమ్మ, గ్రామ పెద్దలు మారుతి, కురుబ మోహన్, రామాంజినేయులు, ఆంజినేయులు, సత్యనారాయణ, ఉపాధ్యాయులు నాగన్నలు హాజరయ్యారు. పాఠశాల విద్య బలోపేతం చేయడంలో భాగంగా గ్రామ పెద్దలను పూర్వ విద్యార్థులను మేధావులను దాతలను కుల మతాలకు, పార్టీలకు అతీతంగా అందర్ని కలుపుకోవాలని మంత్రి నారాలోకేష్ పిలుపు మేరకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఇందులో భాగంగానే విద్యతోపాటు క్రీడలు ఎంతో అవసరమని క్రీడల శారీరక దారుద్యానికి మానసిక ఆరోగ్యానికి ఎంతో అవసరమని గుర్తించిన కుబేర్ యాదవ్ అడిగిందే తడువుగా విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ పెద్దలు సమక్షంలో పాఠశాలకు క్రీడా పరికరాలు కొనుగోలుకు రూ. 40వేలు చెక్కును విరాళంగా అందజేశారు. ఇందులో భాగంగానే తల్లిదండ్రులకు టగ్ ఆఫ్ వార్ ముగ్గులు పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు.

## గ్రామాలలో గొడవలు సృష్టిస్తే కేసులు తప్పవు

**బత్తలపల్లి, డిసెంబర్ 7 ప్రభాతవార్త**

ప్రశాంతమైన వాతావరణం లో జీవించాలని దిగిన కేసులు తప్పవని ప్రజలకు ఎస్సై సోమశేఖర్ సూచించారు. శనివారం రాత్రి మండలంలోని పత్యాపురం గ్రామంలో గ్రామస్తులతో మాట్లాడుతూ గ్రామాలలో ప్రశాంత వాతావరణ ఉంటుందని, అటువంటి ప్రశాంత వాతావరణంలో అందరూ శాంతంగా జీవించాలని, ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా ఉండాలని తెలిపారు. అదేవిధంగా ప్రస్తుతం జరుగుతున్న సైబర్క్రైమ్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎటువంటి ఫ్రాడ్ కాల్స్ ఎత్తి మాట్లాడవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సిబ్బంది పాల్గొన్నారు.

## వాహనాలు తనిఖీ చేసిన ఎస్ఐ

**చిలమత్తూరు. డిసెంబర్ 7 ప్రభాతవార్త :** మండలంలోని కొడికొండ చెక్పోస్టు వద్ద శనివారం రాత్రి ఎస్ఐ మునీర్అహమ్మద్ వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ద్విచక్రవాహనదారులు హెల్మెట్ ధరించాలని సూచించారు. హెల్మెట్ ధరించడం వల్ల కలిగే ఉపయోగాలను వాహనదారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులు సమస్యలు పరిష్కారానికి నేను ముందుంటాను

- కార్మికులకు దుస్తులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే దగ్గుపాటి
- కార్యక్రమంలో మేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు,కార్పోరేటర్లు



మున్సిపల్ కార్మికులకు దుస్తులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

**అనంతపురం అర్బన్, డిసెంబర్ 7 ప్రభాతవార్త**

మున్సిపల్ కార్మికులు అందిస్తునన సేవలు వెలకట్టలేనివని, వారికి ఏమిచ్చినా తక్కువేనని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. మున్సిపల్ కార్మికులకు యూనిఫామ్, మహిళా కార్మికులకు చీరలను ఆయన పంపిణీ చేశారు. మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌తోపాటు మేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు కొగటం విజయభాస్కర్‌రెడ్డి, వాసంతి సాహిత్య, కమిషనర్, కార్పోరేటర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ.. వాస్తవంగా దసరా కంటే ముందుగా ఈ దుస్తులు అందించాల్సి ఉందని అయితే డిస్ట్రిబ్యూటర్ ఆలస్యం చేయడం వలన జాప్యం జరిగిందన్నారు. వచ్చే ఏడాది నుంచి దసరాలోపే ఈ దుస్తులు పంపిణీ చేస్తామని, అలాగే దసరా పండుగను మున్సిపల్ కార్యాలయం జరుపుకునే విధంగా చూడాలని మేయర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పోరేటర్లు జనబలం బాబా, శాంతిసుధా, టిడిపి రాష్ట్ర నాయకుడు గంగారామ్, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ అహ్మద్, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మి నరసింహ, టిడిపి నాయకులు ఇస్మాయిల్, తొండపునాటి రమేష్, మధుసూధన్‌గౌడ్, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ అభివృద్ధికి రూ.50వేలు విరాళం



విరాళం అందజేస్తున్న దృశ్యం

**అనంతపురం, డిసెంబర్ 7 ప్రభాతవార్త బ్యూరో**

అనంతపురం అర్బన్ నియోజకవర్గం నారాయణపురం పంచాయితీలో తపోవనంలో జడ్పి హై స్కూల్‌లో ఆత్మీయ సమావేశనివాం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎ మ్మెల్యే ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు సలహాలు, సూచనలు అందజేశారు. అనంతరం విచ్చేసిన స్థానిక శాసనసభ్యులు దగ్గుపాటిప్రసాద్ ఆదేశాల మేరకు స్కూల్ అభివృద్ధి కొరకు పూర్వ విద్యార్థి రాయల్ మురళీ, 50వేలు ఎమ్మెల్యే చేతులు మీదుగా హెచ్ఎంకి అందజేశారు.

## గొట్టుముక్కల రఘురామరాజుకు అభినందనలు



రఘురామరాజుకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న దృశ్యం

**అనంతపురం కల్చరల్, డిసెంబర్ 7 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ బిల్డింగ్స్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్స్ వర్కర్స్ అడ్వైజర్ కమిటీ చైర్మన్‌గా గొట్టుముక్కల రఘురామరాజు ప్రమాణ స్వీకారోత్సవం అట్టహాసంగా విజయవాడలోని అమరావతి కన్వెన్షన్ హాలులో శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఎన్‌టియుసి రాష్ట్రప్రధాన కార్యదర్శి కుంచపు వెంకటేషులు శాలువాతో సత్కరించి జా ఒపికను అందజేసి గొట్టు ముక్కల రఘురామరాజుకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గొట్టుముక్కల రఘురామరాజు మరిన్ని పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. తెలుగుదేశం పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పని చేస్తూ పార్టీ గెలుపుకోసం టిఎన్‌టియుసి రాష్ట్ర అధ్యక్షులుగా రాష్ట్రమంతా పర్యటించి కార్మికుల, కర్షకుల సమస్యల పట్ల గత ప్రభుత్వంపై పోరాటం చేసి ఫలితంగా, కూటమి ప్రభుత్వ రఘురామరాజుకు ఈ పదవి కేటాయించడం సంతోషదాయ కమన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారాలోకేష్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో టిఎన్‌టియుసి ఉపాధ్యక్షులు గుర్రం నాగభూషణ, పలువురు టీఎన్‌టియుసి నాయకులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ రైతులకు అవగాహన కార్యక్రమం

**శింగనమల, డిసెంబర్ 7 ప్రభాతవార్త**



సమావేశంలో మాట్లాడుతున్న ఉద్యాన అధికారి శైలజా

మండల పరిధిలోని నాగల గుడ్డం తాండా, కురుగుంట్ల గ్రామాల్లో శనివారం ఎస్సీ, ఎస్టీ రైతులకు ఉద్యాన శాఖ ద్వారా అమలయ్యే వివిధ పథకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు ఉద్యా శాఖ అధికారి శైలజా తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. చీని, మామిడి, జామ, బొప్పాయి, నేరేడు, డ్రాగన్‌ఫ్రూట్, అంజూర్, ఇతర పండ్ల తోటల పెంపకానికి, ఉద్యానశాఖ, ఉపాధి హామీ ద్వారా ప్రోత్సాహం ఉంటుందని అలాగే ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ నీటి పారుదల పథకం కింద 90 శాతం సబ్సిడితో రైతులకు డ్రిప్ మంజూరు చేయడం జరుగుతుందని, కూరగాయల సాగును సైతం ప్రభుత్వం ప్రోత్సహిస్తోందన్నారు. టమోటా, మామిడి పంటలకు రబి సీజన్‌లో 1600 ప్రీమియం కట్టడం వల్ల వాతావరణ భీమా వర్తిస్తుందని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ రైతుకలు పంట కోత అనంతరం నిల్వ గ్రేడింగ్ చేసుకోవడానికి ప్యాక్అవుట్ పథకం అందుబాటులో ఉ న్నాయన్నారు. ఎండా కాలం నీటి ఎద్దడిని అధిగమించడానికి ఫారం పండ్స్ మంజూరు చేయడం జరిగిందన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. పండ్ల తోటలు,కూరగాయల పంటల సాగులో మెలుకువలు, యాజమన్యా పద్ధతులు, మార్కెటింగ్ సదుపాయం, తెగులు నివారణ, టమోటా పంట ఎక్కువ కాలం నిల్వ ఉండే హై బ్రిడ్ రకాలు, ఇతర కూరగాయాలను ఎంచుకుని సాగు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన సిబ్బంది ఉమాదేవి, అనుష, అమరేష్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## అలరించిన పోటీలు

**శింగనమల, డిసెంబర్ 7 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్, ఎంపిపి స్కూల్ మెయిన్‌లో శనివారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన మెగా టీచర్స్ పేరెంట్స్ సమావేశం సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీలు తగ్ఆఫ్‌వార్‌పోటీలలో మహిళలు, పురుషులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ ముగ్గుల పోటీలలో కుమ్మర సుజాత మొదటి బహుమతి సాధించింది.

## అనంతపురం జిల్లాలో బాలికలందరికీ స్వీయ రక్షణ నైపుణ్యాలను అందిస్తాం




మాట్లాడుతున్న అసిస్టెంట్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న

**అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 7 ప్రభాతవార్త**

అనంతపురం కలెక్టరేట్ రెవెన్యూ సమావేశ మందిరంలో శనివారం అసిస్టెంట్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న అధ్యక్షతన మహిళ శిశుసంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ డా.బి.ఎన్.శ్రీదేవి ఆధ్వర్యంలో ఆర్‌డిటి సమన్వయంతో స్ట్రెంతినింగ్ సెల్ ్స అనే కార్యక్రమానికి సంబంధించి జిల్లా స్థాయి ప్రణాళిక సమావేశంనిర్వహి ంచారు. ఈ కార్యక్రమానికి రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ తరపున సెంట్రల్ ప్రొక్యూర్మెంట్ డైరెక్టర్ పుష్పలత, కళ్యాణదుర్గం రీజనల్ డైరెక్టర్ సుబ్బరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ మహిళా శిశు సంక్షేమ సాధికారత అధికారి డాక్టర్ బిఎన్.శ్రీదేవి మాట్లాడుతూ.. జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్ ఆదేశాల మేరకు అసిస్టెంట్ కలెక్టర్ ఆలోచనలతో ఈ కార్యక్రమానికి రూపుదిద్దడం జరిగిందన్నారు. 50వేలమంది కౌమార దశలో ఉన్న బాలికలకు మెలకువలు నేర్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. అసిస్టెంట్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న మాట్లాడుతూ.. జిల్లాలోని ప్రతి బాలిక బాలికలకు అందరికీ వర్క్‌షాప్ ద్వారా స్వీయరక్షణ నైపుణ్యాలను నేర్పిస్తామన్నారు. బాలికలు తమ పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించి వారికి ఎలాంటి ముప్పు లేకుండా చూసే అవగాహనను పెంపొందిస్తామన్నారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ 11 ప్రాజెక్టుల సిడిపిఓలుసూపర్‌వైజర్లు, డిసిపిఓ మంజునాథ, చైల్డ్‌లైన్ 1098 సమన్వయకర్త కృష్ణమాచారి, లీగల్ కౌన్సిలర్ నర్మదా, ప్రొటెక్షన్ ఆఫీసర్ లీగల్ సంధ్యారాణి, ఆర్డిటి సెంట్రల్ ప్రొక్యూర్మెంట్ డైరెక్టర్ పుష్పలత, కళ్యాణదుర్గం రీజనల్ డైరెక్టర్ సుబ్బారావు, ఏరియా టీం లీడర్స్, సెక్టార్ టీం లీడర్స్, సిసిలు, డిసిపియు, చైల్డ్ హెల్ప్‌లైన్ సిబ్బంది ఇర్ఫాన్, సుహాసినిలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పండుగగా తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల సమావేశం




సమావేశంలో మట్లాడుతున్న దృశ్యం

**గార్లదిన్నె డిసెంబర్ 07 ప్రభాతవార్త**

అనంతపురం జిల్లా, గార్లదిన్నె మండలంలోని కేశవపురం గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు శనివారం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నటువంటి మెగా తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల సమావేశం కనుల పండుగగా జరిగింది..ఈ కార్యక్రమానికి పాఠశాల తల్లిదండ్రులు, కమిటీ సభ్యులు హాజరయ్యారు..ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనిత మాట్లాడుతూ ఈ సమావేశము పిల్లల భవిష్యత్తుకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు..తల్లిదండ్రులు మాట్లాడుతూ పిల్లల ప్రగతి, విద్యకు ప్రభుత్వం చేస్తున్నటువంటి కృషిని అభినందించారు. పాఠశాల నందు తల్లిదండ్రులకు ముగ్గుల పోటీలు మొదలైన, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రతిజ్ఞను చేయించారు..పిల్లల ప్రగతి పత్రాలను తల్లిదండ్రులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు టీచర్ చంద్రశేఖర్, ఎస్ఎంసి చైర్మన్ లక్ష్మీ యమున ,పాఠశాల తల్లిదండ్రులు, స్థానిక నాయకులు మరియు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వక్ఫ్‌బోర్డు రద్దు నిర్ణయం సరికాదు

- జమాతే ఉలేమాయే హింద్ ఆధ్వర్యంలో అనంతలో సదస్సు



కార్యక్రమంలో మాట్లాడుతున్న ముస్లిం సోదరులు

**అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 7 ప్రభాతవార్త**

ముస్లిం మైనార్టీ సమాజానికి సంబంధించిన వక్ఫ్‌బోర్డు బిల్లును కేంద్రం ఉపసంహరించుకోవాలని అనంతపురం ఉమ్మడి జిల్లాల ముస్లిం మైనార్టీ సంఘాలు డిమాండ్ చేశారు. శనివారం సాయంత్రం అనంతపురం జూనియర్ కళాశాల మైదానంలో జమాతే ఉలేమాయే హింద్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లాల సదస్సును నిర్వహించారు. వక్ఫ్‌బోర్డు ప్రాధాన్యత, ముస్లింలకు రాజ్యాంగం కల్పించిన హక్కులు, రాజా ్యంగ పరిధిలో ముస్లిం విధులు, వారికి కేటాయించిన స్థలాలకు సంబంధించిన పూర్తి వివరాలు గురించి ఇందులో ఉలేమాలు వివరించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ సంఘాల ప్రజా సంఘాల నాయకులు, అన్ని జమాతుల ముస్లిం మత పెద్దలు ప్రత్యేక ఆహ్వానితులుగా మౌలానా సబీల్, మౌలానా ముస్తాక్ అహ్మద్, మౌలానా సయ్యద్ మాసూద్‌సాఖిబ్, ముస్తాక్ అహ్మద్ జబీర్, తహపూజ్ దస్తూర్, ఖాజీ హయాత్‌బాషా, ఖతీబ్ ఆరిఫ్ సాహెబ్ పాల్గొన్నారు.

## రహదారి విస్తరణ పనులపై నేడు సమీక్ష

- కే యం షకీల్ షఫీ వెల్లడి

**అనంతపురం, డిసెంబర్ 7, ప్రభాతవార్త బ్యూరో**



అనంతపురం పట్టణము లోని సప్తగిరి సర్కిల్ నమాజ్ కట్టా, మసీదు షాపింగ్ కాంప్లెక్స్, రోడ్ వైడనింగ్ విషయంగా అనంతపురం ఆర్డీవో , ఇతర సంబంధిత అధి కారులు ఈనెల ఎనిమిదో తేదీ ఆదివారం ఉదయం తొమ్మిది గంటలకు సప్తగిరి సర్కిల్ లోని మసీదు కాంప్లెక్స్ కు వస్తున్నారని ముతవలి అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కె ఏం షకీల్ షఫీ తెలిపారు.మసీదు షాపు ఓనర్లు, మతపెద్దలు, అన్ని పార్టీల నాయకులు, ప్రజాసంఘాలు తమ తమ అనుమానాలు ఏవైనా ఉంటే లేదా ఏమైనా వినతులు ఉంటే ఇక్కడకు వచ్చి అధికారులకు సమర్పించి వారి వివరణ కూడా తెలుసుకోవచ్చు అన్నారు. ఇక్కడ ఉన్న షాపు ఓనర్లు అందరూ కలిసికట్టుగా తమ డిమాండ్లను, అనుమానాలను, వినతులను సమర్పించుకోవచ్చును అని ఆయన చెప్పారు. మసీదు కాంప్లెక్స్ ను కాపాడుకునేందుకు అందరూ సహకరించాలన్నారు.మత పెద్దలు అన్ని పార్టీల నేతలతో చర్చించి స్థానిక ఎంఎల్ఏ దగ్గుబాటి వెంకట ప్రసాద్ సహకారంతో ఏ రకంగా ముందుకెళ్లాం అనేది చర్చించి ఒక నిర్ణయం తర్వాతే ముందుకెళదామని స్థానిక జామియా మసీదు ముతవలి కె.ఏం..షకీల్ షఫీ ఒక ప్రకటనలో తెలిపారు.

## జిల్లా వ్యాప్తంగా మెగా పిటిఎం కార్యక్రమాలు

**అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 7 ప్రభాతవార్త**

రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశాలు జిల్లాలోని అన్ని 1738 ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల్లో వనివారం విజయవంతంగా పూర్తయ్యాయని జిల్లా విద్యాశాఖ అధికారి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సమావేశాలకు 182515 మంది విద్యార్థులు, 91,809 మంది విద్యార్థుల తల్లిదండ్రులు, 1360 మంది వివిధ స్థాయిల ప్రజా ప్రతినిధులు, 1965 మంది పూర్వపు విద్యార్థులు హాజరయ్యారు. విద్యార్థుల తల్లిదండ్రులతో ఉపాధ్యాయుల ముఖాముఖి, విద్యార్థుల సామర్థ్యాలపై చర్చ మొదలుకొని తల్లిదండ్రులకు క్రీడా పోటీలు, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, బహిరంగ సభ వరకు కార్యక్రమాలను నిర్వహించారు.

## సెల్ ఫోన్లు, టీవీలు కట్టిపెట్టి.. మీ పిల్లల వైపు చూడండి

- ఎమ్మెల్యే పరిటాల సునీత




**రాప్తాడు డిసెంబర్ 7 ప్రభాతవా ర్త**

ఇళ్లలో సెల్ ఫోన్లు, టీవీలు కట్టిపెట్టి మీ పిల్లల వైపు కాసేపు చూడాలని తల్లిదండ్రులకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. రాప్తాడు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా ఆమెకు గ్రామస్తులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. పాఠశాల ఆవరణంలో కొన్ని ప్రత్యేకమైన కార్యక్రమాలు నిర్వహించారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. మధ్యాహ్నం అందరితో కలిసి భోజనం చేశారు. భోజనం నాణ్యత గురి ంచి విద్యార్థులనడిగి ఆరా తీశారు. పాఠశాలకు పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ తరఫున లక్ష రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ ప్రైవేటు విద్యాసంస్థల్లోనే ఇలాంటి తల్లిదండ్రుల సమావేశాలు జరుగుతుంటాయని.. కానీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వినూ త్నంగా ఆలోచించి ప్రభుత్వ బడుల్లో కూడా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నా రన్నారు. దేశ చరిత్రలో ఇలాంటి సమావేశాలు ప్రభుత్వ బడుల్లో జరిగింది.. ఒక ఆంధ్రప్రదేశ్ లో మాత్రమేనన్నారు. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధి కోసం గ్రామ పెద్దలు, అధికారులు పెద్ద ఎత్తున విరాళాలు ప్రకటించారు.

## రాప్తాడు ప్రభుత్వ ఆసుపత్రిని మోడల్ ఆసుపత్రిగా మారుస్తాం..




**రాప్తాడు డిసెంబర్ 7 ప్రభాతవార్త**

రాప్తాడు మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని.. మోడల్ మార్చేందుకు చర్యలు తీసుకుంటామని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. జాతీయ ఫ్లోరోసిస్ నివారణ మరియు నియంత్రణ కార్యక్రమంలో భాగంగా రాప్తాడులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఉమ్మడి జిల్లాలో తొలిసారిగా ప్రభుత్వం తరపున వృద్ధులకు, వికలాంగులకు చేతి కర్రలు, వాకర్స్, నడుము, మెడ బెల్టులు అందజేశారు. పరిటాల సునీత స్వయంగా వాటిని అందజేసి వారితో నడిపించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఉమ్మడి జిల్లాలో తొలిసారిగా రాప్తాడులోనే హెల్త్ క్యాంపులు నిర్వహించి వృద్ధులకు, వికలాంగులకు ఎంతో సాయం అందించామని గుర్తు చేశారు. ఇప్పుడు కూడా ఉమ్మడి జిల్లాలో తొలిసారిగా రాప్తాడు నియోజకవర్గంలో వృద్ధులకు, వికలాంగులకు వాకింగ్ స్టిక్స్, వాకర్స్, నడుము, మెడ బెల్టులు అందిస్తున్నట్లు చెప్పారు. రాప్తాడు మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని మోడల్ ఆసుపత్రిగా మార్చేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ విషయాన్ని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్తామని.. ఆయన్ని కూడా ఇక్కడికి ఒకసారి తీసుకొస్తామని చెప్పారు. గతంలో ఇక్కడ ఫ్లోరైడ్ ఉన్న కారణంగా రాప్తాడు నియోజకవర్గంలో ఎక్కువగా పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ తరఫున మినరల్ వాటర్ ప్లాంట్ లు ఏర్పాటు చేశామన్నారు. కానీ గత ప్రభుత్వంలో వాటిని మూసి వేయించారన్నారు. వాటిని తిరిగి ప్రారంభించి ఫ్లోరైడ్ బారిన పడకుండా ప్రతి ఒక్కరికీ మినరల్ వాటర్ అందిస్తామని పరిటాల సునీత తెలిపారు.

## టిడిపి అభిమాని అనారోగ్యంతో మృతి

- తీవ్ర సంతాపం వ్యక్తం చేసిన పరిటాల సునీత, శ్రీరామ్



నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**అనంతపురం, డిసెంబర్ 7 ప్రభాతవార్త బ్యూరో**

పరిటాల కుటుంబం, తెలుగుదేశం పార్టీ వీరాభిమాని తుమ్మల సత్య మరణంపై రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. విజయవాడకు చెందిన సత్య అనారోగ్యంతో చికిత్స పొందుతూ శనివారం ఉదయం మరణించారు. ఈ విషయం తెలుసుకున్న పరిటాల సునీత, శ్రీరామ్ తమ నివాసంలో సంతాప సభ నిర్వహించారు. సత్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సత్యతో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. సత్యతమను అభిమానించే వ్యక్తిగా మాత్రమే తాము చూడలేదని, ఆయన మా కుటుంబ సభ్యుడిలా భావించామన్నారు. అలాంటి వ్యక్తి మరణించడం చాలా బాధగాఉందని, ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

## చదువే అన్నింటికన్నా పెద్ద ఆస్తి

**శింగనమల, డిసెంబర్ 7 ప్రభాతవార్త**

చదువే అన్నింటికన్నా పెద్ద ఆస్తి అని విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని గుమ్మేపల్లి సర్పంచు దేగల లలితమ్మ పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని గుమ్మేపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు, తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ పంచాయితీ సర ్పంచు దేగల లలితమ్మ, తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..పిల్లలు బాగా చదువుకుని తల్లిదండ్రుకలు మంచి పేరు తీసుకురావాలని, పిల్లలు బాగా చదువుకునేలా అటు ఉపాధ్యాయులు, ఇటు తల్లిదండ్రులు కూడా వారికి సహకారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్‌కమిటీ చైర్మన్ శ్రీనివాస్ ఆచారి, ఉపాధ్యాయులు ప్రభాకర్‌రెడ్డి, కుల శేఖర్‌రెడ్డి, నాగేశ్వర్‌రావు, రవి, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



బహుమతులను అందజేస్తున్న సర్పంచు దేగల లలితమ్మ

## స్మార్ట్ లివంగ్ కార్యక్రమంపై అవగాహన

**అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 7 ప్రభాతవార్త**

స్థానిక హౌసింగ్ బోర్డులోని శ్రీ చైతన్య పాఠశాల-8లో స్మార్ట్ లివింగ్ కార్యక్రమంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా సేవ్ ఇండియా ఈవెంట్ జరిగింది. దీనిలో హై స్కూల్ విద్యార్థులు ట్రాఫిక్ రూల్స్ నినాదాలతో ర్యాలీ చేశారు. ట్రాఫిక్ రూల్స్‌ను దృష్టిలో పెట్టుకుని మొబ్ డ్యాన్సులు విద్యుత్ నగర్ సర్కిల్‌లో విజయవంతం చేశారు. ఈ కార్యక్రమానికి ఏజిఎం సుబ్బారెడ్డి హాజరై విద్యార్థులకు సూచనలు అందించారు. ఎస్ఐ విజయభాస్కర్‌రాజు, ప్రిన్సిపాల్ నేత్రావతి, కోఆర్డినేటర్ నాగభూషణం, డీన్ అరుణ్‌కిరణ్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజమే మన లక్ష్యం

- సమిష్టి కృషితో డ్రగ్స్ ను పారదోలుదాం
- జిల్లా ఎస్పీ శ్రీ జగదీష్ పిలుపు



ప్రతిజ్ఞ చేస్తున్న ఎస్పీ అధికారులు



సమావేశానికి హాజరైన విద్యార్థులు

**అనంతపురం రూరల్, డిసెంబర్ 07 ప్రభాతవార్త**

డ్రగ్స్ రహిత సమాజమే మన లక్ష్యమని. సమిష్టి కృషితో డ్రగ్స్ ను పారదోలుదామని జిల్లా ఎస్పీ శ్రీ జగదీష్ పిలుపునిచ్చారు. శనివారం అనంతపురం మండలం కురుగుంట డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల, కళాశాలలో మెగా టీచర్స్ పేరెంట్ మీటింగు నిర్వహించారు. జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా పాల్గొని " డ్రగ్స్ వద్దు బ్రో " పై అవగాహన చేశారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఈ మీటింగ్ లో పాల్గొని పోలీసు పరంగా డ్రగ్స్ అనర్థాలపై విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులలో అవగాహన తీసుకు రావడమే ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ముఖ్యంగా... యువత ఎక్కువగా గంజాయి కు అలవాటుపడి జీవితాలు నాశనంచేసుకుంటున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గంజాయిని కట్టడి చేయడం కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఈగల్ పేరుతో యాంటీ డ్రగ్ టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసిందన్నారు. ప్రతి జిల్లాలోను ఈ టాస్క్ ఫోర్స్ విభాగం ఉంటుందన్నారు. గంజాయి విస్తరించడంలో కీలకపాత్ర పోషించే ఫెడ్లర్స్, ట్రాన్సుపోర్టర్స్, కంజూమర్స్ పై దృష్టిపెట్టి నియంత్రించడమే లక్ష్య ంగా ఉంటుందన్నారు. టోల్ ఫ్రీ నంబర్ 1972 కు ఎక్కడైనా గంజాయి సాగు, అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగం, తదితరాల గురించి సమా చారం అందించాలని కోరారు. వారి వివరాలు గోప్యంగా ఉంచుతా మన్నారు. అదే సమయంలో చర్యలుంటాయని స్పష్టం చేశారు.గేమ్స్ ఆడటం, సోషల్ మీడియా ప్లాట్ ఫాంలో ఏవిపడితే అవి పోస్టులు పెట్టడం, ఫోర్నోగ్రఫీ చూడటం లాంటివి చేయకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గుడ్ టచ్ బ్యాడ్ టచ్ లు తెలియజేయాల్సిన బాధ్యత కూడా తల్లిదండ్రులపై ఉందని గుర్తించాలన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో చాలా సైబర్ నేరాలు జరుగుతున్నాయి. అప్రమత్తంగా ఉంటూ సైబర్ నేరస్తుల వలలో చిక్కుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. లోన్ యాప్ ల మోసాల గురించి క్షుణ్ణంగా వివరించారు. డబ్బు ఎవరు ఫ్రీగా ఎవరూ ఇవ్వరు అని తెలుసుకోవాలన్నారు. డిజిటల్ రంగంలో చాలా వేగంగా ముందుకు వెళ్తున్నామని. ఉద్యోగాల పేరున మోసాలు, ఆన్లైన్ లో అరెస్టు చేస్తామని నకిలీల బెదిరింపులు. ఇలా సైబర్ మోసాలపై అవగాహన చేశారు. ఫోక్సో చట్టం గురించి తెలియజేశారు. అనంతరం పిల్లల బంగారు భవిష్యత్తుకు శారీరక, మానసిక, నైతిక వికాసానికి పాటుపడదామని ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలో అనంతపురం రూరల్ సి.ఐ శేఖర్, ఎస్సై రాంబాబు, పాఠశాల,కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు వారి పిల్లల కోసం సమయం కేటాయించాలి



ఉపాధ్యాయుల సమావేశాలకు విచ్చేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు.

**అనంతపురం రూరల్, డిసెంబర్ 7 ప్రభాతవార్త**

సమాజంలోని ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు వారికోసం సమయం కేటాయిం చాలని అలాగే విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరాలంటే ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల ప్రోత్సాహం ఎంతో ముఖ్యమని అధికారులు ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ముందుగా సమావేశాలకు విచ్చేసిన తల్లిదండ్రులకు విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు.అనంత రూరల్ మండల వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వ ఆదేశాల మేరకు విద్యార్థుల తల్లిదండ్రులతో ఉపాధ్యా యులు విద్యా కమిటీ చైర్మన్లు,వైస్ చైర్మన్ల అధ్యక్షతన సమావేశాలు నిర్వహిం చడంతో ఈ సమావేశాలకువిద్యార్థుల తల్లిదండ్రులు సమావేశాలకు భారీగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అధికారులు విద్యా కమిటీ చైర్మన్ లు, వైస్ చైర్మన్‌లు, ఉపాధ్యాయులు మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో ఎప్పుడు లేని విధంగా తల్లిదండ్రులు ఉపాధ్యాయులసమావేశాలునిర్వహించడం జరిగిందన్నారు. పాఠశాలను విద్యార్థుల తల్లిదండ్రులుగా మీరు అప్పుడప్పుడు వచ్చి విద్యార్థుల కు ఉపాధ్యాయులు ఏ విధంగా విద్య నేర్పుతున్నార అని , అదేవిధంగా మా పిల్లలు ఎలా చదువుతున్నారని విషయాలను పరిశీలించాలన్నారు. అనంతరం విద్యార్థుల తల్లులకు ముగ్గుల పోటీలు పెట్టి పోటీల్లో గెలిచిన వారికి బహు మతులు అందజేసి. విద్యార్థులకు వండిన భోజనం రుచిగా లేక పోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆ విషయము ఉపాధ్యాయులకు తెలియజేసి పిల్లలం దరికీ రుచికరమైన భోజనము అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠ శాల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి గ్రామోత్సవ వేడుకలు



సిండికేట్ నగర్ లో అయ్యప్ప స్వామి గ్రామోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

**అనంతపురం రూరల్, డిసెంబర్ 07 ప్రభాతవార్త:**

అనంత రూరల్ మండలం రాచానపల్లి పంచాయితీ సిండికేట్ నగర్ లో అయ్యప్పస్వామి గ్రామోత్సవ వేడుకలు అయ్యప్పస్వామి మాల, వివిధ స్వాముల మాల ధరించిన స్వాములు శనివారం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగాగురుస్వాములు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా గ్రామంలో డిసెంబర్ మొదటి వారంలో అయ్యప్పస్వామి గ్రామోత్సవంను నిర్వహించడం జరుగుతుందనిఅయ్యప్పస్వామి విగ్రహాలను రథంలో ఉంచి గ్రామమొత్తంఅయ్యప్పస్వామి మాల, వివిధ రకాల స్వాముల మాలలు దరించిన స్వాములతో కలసి భజనాలు చేస్తు గ్రామంలో తిరిగి అయ్యప్పస్వామి గ్రామోత్సవంను ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. ఈ గ్రామోత్స వంలో చిన్నారి పిల్లలు స్వామి రథం ముందు దీపాలు పట్టుకుని ముందుకు సాగడం జరుగుతుందన్నారు. ఊరేగింపు అనంతరం అంజ నేయస్వామి దేవాలయం సమీపంలో గ్రామ ప్రజలకు అన్నదానం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, వివిధ మాల ధరించిన స్వాములు, చిన్నపిల్లలు, గ్రామ ప్రజలందరూ పాల్గొన్నారు.

04ATP13_04ATP13.qxd 07-12-2024 PM 11:05 Page 1



## ఉపాధ్యాయుల కంటే తల్లిదండ్రులకే ఎక్కువ బాధ్యత ఉండాలి

- వారి పిల్లల కోసం తల్లిదండ్రులు సమయం కేటాయించాలి
- రాష్ట్ర చరిత్రలో ఎప్పుడూ ఇలాంటి సమావేశాలు జరగలేదన్న ఎమ్మెల్యే సునీత


మాట్లాడుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

**రామగిరి, డిసెంబర్ 7 ప్రభాతవార్త**

పిల్లలకు మంచి చదువు రావాలంటే ఉపాధ్యాయుల కంటే తల్లిదండ్రులే ఎక్కువ బాధ్యత తీసుకోవాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండల కుంటిమద్ది గ్రామంలో జరిగిన తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ముందుగా పాఠశాల ఆవరణంలో ఉన్న సరస్వతీ దేవి విగ్రహానికి పూజలు నిర్వహించారు. ఆ తర్వాత విద్యార్థులు, తల్లిదండ్రులతో కలసి ప్రత్యేక ప్రతిజ్ఞ చేశారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్న సందేశ:తో రూపొందించిన మాదక ద్రవ్యాలు వద్దు బ్రో అనే పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం తల్లిదండ్రులకు నిర్వహించిన పోటీలను ఆమె తిలకించారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ.. తాను కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకున్నట్లు తెలిపారు. కుంటిమద్ది పాఠశాలలో 7వ తరగతి పబ్లిక్ పరీక్ష రాసిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. అయితే ఆ రోజున్న పరిస్థితుల కారణంగా ఉన్నత చదువులు చదువుకోలేకపోయానని గుర్తు చేసుకున్నారు. కాని ఇప్పుడు పరిస్థితులు పూర్తిగా మారిపోయాయన్నారు. విద్యా వ్యవస్థ మెరుగుపడిందని, ఇప్పుడు మంత్రి నారాలోకేష్ ఎన్నో మార్పులు తీసుకొస్తున్నారన్నారు. రాష్ట్ర చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమావేశం నిర్వహించినట్లు చెప్పారు. గతంలో కార్పొరేట్ పాఠశాలల్లోనే ఇలాంటివి చూస్తుంటామని, ఇప్పుడు ప్రభుత్వ పాఠశాలల్లో ఇలాంటి సమావేశాలు నారాలోకేష్ తీసుకొచ్చారన్నారు. ఈ సమావేశాలు ఒక పండుగ వాతావరణంలో జరిగాయన్నారు. ఈ సమావేశంలో పాఠశాల అభివృద్ధి కోసం లక్ష రూపాయలు పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ ద్వారా ప్రకటించారు. పాఠశాలల్లో సమస్యల పరిష్కారానికి ఈ డబ్బు ఖర్చు చేయాలని ఇక్కడ మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తానని పరిటాల సునీత హామీ ఇచ్చారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్‌స్థాయి విద్య

- గత ప్రభుత్వం విద్యా వ్యవస్థను నిర్వీరామం చేసింది
- తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్


విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న జెసి అభిషేక్ కుమార్

**కదిరి, డిసెంబర్ 7 ప్రభాతవార్త**

ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ విద్యతోపాటు, అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని వేమన బాలుర పాఠశాల ప్రభుత్వ బాలికల పాఠశాలలో తల్లిదండ్రులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసద్, సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేకుమార్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విద్యా ప్రమాణాల మెరుగుకు శ్రీకారం చుడుతున్నామని, తల్లిదండ్రుల భాగస్వామ్యంతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగు పర్చడంలో కూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. గత వైసీపీ పాలనలో ప్రభుత్వ పాఠశాలల్లో తల్లిదండ్రుల సమావేశాలు మొక్కుబడిగా సాగేవని, ఐదేళ్ల కాలంలో విద్యా వ్యవస్థను నిర్వీరామం చేశారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం విద్యాశాఖలో ఒక్కొక్కటిగా సంస్కరణలు తీసుకొస్తున్నారని, ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులను కార్పొరేట్‌స్థాయిలో ఉన్నతంగా తీర్చి దిద్దే విధంగా అవసరమైన చర్యలు ప్రారంభించిందన్నారు. కూటమి ప్రభుత్వం తల్లిదండ్రులను భాగస్వాములను చేయడం ముఖ్యమని ఈ నేపథ్యంలోనే మెగా పేరెంట్స్ సమావేశాలకు రాష్ట్ర వ్యాప్తంగా పండుగ వాతావరణంలో ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహిస్తున్నారన్నారు. సమావేశాలు నిర్వహించడం ద్వారా పాఠశాకలు వచ్చే విద్యార్థులు వారి విద్యా బోధనపై స్వయంగా తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. జాయింట్ కలెక్టర్ అభిషేకుమార్ మాట్లాడుతూ.. ప్రస్తుత సమాజంలో విద్యలేని వారు మనుగడ సాగించలేరన్నారు. విద్యతోనే అభివృద్ధి చెందుతారని, కూటమి ప్రభుత్వం పిటిఎం సమావేశాలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల తల్లిదండ్రుల నిత్యం పర్యవేక్షణతోపాటు పాఠశాలలో నెలకొన్న సమస్యలను ఉపాధ్యాయుల దృష్టికి తీసుకురావడంతో అప్పటికప్పుడు పరిష్కరం అయ్యే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది, ఆర్డిఓ వివిఎస్ శర్మ, డిఎస్పి శివనారాయణస్వామి, మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్, పట్టణ సిఐ డి.వి.నారాయణరెడ్డి, తహశీల్దారు మురళీకృష్ణ, కౌన్సిలర్ రంగారెడ్డి, టిడిపి నాయకులు రాజేంద్ర, హనుమాల సోమశేఖర్‌నాయుడు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కార్పొరేట్‌కు ధీటుగా ప్రభుత్వ బడులు మారబోతున్నాయి

- తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సమావేశంలో ఎమ్మెల్యే దగ్గుపాటి
- పాఠశాలకు 50 వేల రూపాయలు విరాళం ప్రకటించిన ఎమ్మెల్యే దగ్గుపాటి
- ఈ వ్యవస్థల్ని మంత్రి నారాలోకేష్ పూర్తిగా మారుస్తున్నారు..


హెచ్‌ఎంకు 50 వేల చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, జేసి శివ నారాయణ శర్మ


తపోవనం హై స్కూల్‌లో విద్యార్థుళతో కలిసి భోజనం తింటున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, తహశీల్దారు హరి ప్రసాద్

**అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 7 ప్రభాతవార్త**

కార్పొరేట్ విద్యా సంస్థలకు ధీటుగా ప్రభుత్వ బందులను తీసుకెళ్లే విధంగా విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ చర్యలు తీసుకుంటున్నారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. శనివారం అనంతపురం నగరంలో జరిగిన తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సమావేశంలో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ముందుగా రాజేంద్ర మున్సిపల్ హై స్కూల్లో ఆయన పిటిఎం సమావేశాలకు హాజరయ్యారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు రూపొందించిన పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. పాఠశాల అభివృద్ధి కోసం తనవంతుగా 50వేల రూపాయలు ఆర్థిక సాయం ఎమ్మెల్యే దగ్గుపాటి అందించారు. ఆ తర్వాత తపోవనంలోని జడ్పి ఉన్నత పాఠశాలలో జరిగిన తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో కలిసి ఆయన భోజనం చేశారు. తపోవనంలోని జడ్పి ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళీ పాఠశాల అభివృద్ధికి 50 వేల రూపాయలు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విద్యార్థులనడిగి పాఠశాలలో ఉన్న సమస్యలను తెలుసుకున్నారు. పిటిఎం సమావేశాల వల్ల ఎలాంటి ప్రయోజనం అని తల్లిదండ్రులనడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎప్పుడు ఇలాంటి సమావేశాలు జరగలేదన్నారు. ఇది మంత్రి నారా లోకేష్ చొరవ వలనే జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో విద్యావ్యవస్థ పూర్తిగా అధ్వాన్నంగా మారిందని, ముఖ్యంగా పాఠశాల స్థాయిలోనే గంజాయికి అలవాటు పడే దారుణమైన పరిస్థితులు చూశామన్నారు. మీ పిల్లలు ఎలా చదువుతున్నారన్నది ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ముఖ్యంగా ఇక నుంచి మూడు నెలలకు ఒకసారి ఇలాంటి సమావేశాలు నిర్వహించి ప్రతి క్లాస్ టీచర్ తరగతి గదిలో ప్రతి విద్యార్థికి సంబంధించిన అంశాలను తల్లిదండ్రులతో చర్చించాలన్నారు. గతంలో ఎప్పుడు లేని విధంగా ఇప్పుడు విద్యార్థులకు హోలీస్టిక్ కారులు కూడా ఇస్తున్నారని, దీని వలన విద్యార్థులు ఆరోగ్య పరిస్థితి చదువు ఎలా ఉందన్న సమగ్ర వివరాలు ఇందులో ఉంటాయన్నారు. మంత్రి నారాలోకేస్ ఎన్నో విభిన్నమైన కార్యక్రమాలతో విద్యా వ్యవస్థను మరో మెట్టు ఎక్కిస్తున్నారని దగ్గుపాటి అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్‌ఓ ఈబి దేవి, ఆర్డిఓ కేశవనాయుడు, ఎమ్మార్వో హరికుమార్, ఎంఈఓ వెంకటస్వామి, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ పిఎల్ఎస్ మూర్తి, రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళీ, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మినరసింహా, తెలుగు రాష్ట్ర అధికార ప్రతినిధి సంఘ తేజస్విని, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫరోజ్ అహ్మద్, టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు డిష్ నాగరాజు, మాజీ కార్పొరేటర్ సరళ, రాయలసీమ బలిజ సంఘం యువజన అధ్యక్షుడు తొండపునాటి, రమేష్, మహిళా నాయకురాలు వడ్డే భవాని, టిడిపి నాయకులు నెట్టెం బాలకృష్ణ, చేపల హరి, ఇస్మాయిల్, శ్రీవద్దన్, చలపతి, స్కూల్ కమిటీ నాయకులు, ఉపాధ్యాయులు, టిడిపి నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యా ప్రమాణాలు పెంచేందుకే ప్రభుత్వం సరికొత్త విధానాలు

-రాష్ట్ర బిసి సంక్షేమశాఖామంత్రి సవితమ్మ


సమగ్ర విద్యా ప్రగతి పత్రాలను పంపిణీ చేస్తున్న మంత్రి సవితమ్మ

**చిలమత్తూరు, డిసెంబర్ 7 ప్రభాతవార్త**

విద్యా ప్రమాణాలు పెంపొందిస్తూ ముందుకు సాగాలనే ఉద్దేశ్యంతో సరికొత్త విధానాలతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని అందుకు అనుగుణంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విజన్ 2047 లక్ష్యంతో నవ్యాంధ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నారని రాష్ట్ర బిసి సంక్షేమశాఖ మంత్రి సవితమ్మ పేర్కొన్నారు. శనివారం మండలంలోని టేకులోడు గురుకుల పాఠశాలలో నిర్వహించిన మెగా పేరెంట్స్ టీచర్స్ ఆత్మీయ సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ విద్యార్థులు కూడా క్రమశిక్షణ కలిగి చిన్ననాటి నుండి ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. పిల్లలు వారి తల్లిదండ్రులను పాఠశాలలకు దగ్గర చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు పాఠశాలల బలోపేతానికి విద్యార్థుల వికాసానికి సమస్యల పరిష్కారానికి ఎంతో ఉపయోగపడుతాయన్నారు. అనంతరం విద్యార్థుల సమగ్ర ప్రగతిపై ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో చర్చ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉపాధ్యాయుల పనితీరు. పాఠశాలలో మౌళిక సదుపాయాల కల్పనపై చర్చించారు. మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశం ఒక పండుగ వాతావరణంలో ఆత్మీయ సమావేశంలా నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డుల స్థానంలో సమగ్ర విద్య ప్రగతి పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అధికారులు, టిడిపి నాయకులు రంగారెడ్డి, బేకరీ గంగాధర్, నందీశప్ప, స్థానిక నాయకులు, తహశీల్దార్ యూనస్‌బాబు, ఎంపిడిఓ రమణమూర్తి, గ్రామపెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## బీసీల పార్టీ తెలుగుదేశం పార్టీ....

- అభివృద్ధితో అన్ని వర్గాలకు సమన్యాయం....
- ఉప్పర సగర, భగీరథ కళ్యాణ మండప భూమి పూజ లో మంత్రి సవిత....


సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సవిత

**సోమందేపల్లి ప్రభాతవార్త డిసెంబర్ 7**

బీసీలకు రాజ్యాధికారాన్ని కట్టబెట్టినది తెలుగుదేశం పార్టీ అని, బీసీలకు సమన్యాయం పాటించింది కూడా తెలుగుదేశం పార్టీ అని రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జోలి శాఖ మాత్యులు సవితమ్మ పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలో ఉప్పర సగర భగీరథ కులస్తుల కళ్యాణ మండప భూమి పూజలో



ఆమె హిందూపురం ఎంపీ బీకే పార్థసారథి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి సవిత మాట్లాడుతూ బీసీలకు వెన్నుదన్నుగా నిలిచిన పార్టీ ఏదైనా ఉందంటే అది తెలుగుదేశం పార్టీ మాత్రమే అన్నారు. తమ అధినేత చంద్రబాబు రాష్ట్ర బడ్జెట్లో ఏకంగా 30 వేల కోట్ల బీసీల అభివృద్ధి కోసం కేటాయించడం జరిగిందన్నారు. సోమందపల్లి మండల వ్యాప్తంగా సిసి రోడ్లు, డ్రైనేజీలకు సుమారు 5 కోట్ల పనులు ప్రారంభించామనివాటిలో సగానికి పైగా పూర్తి కావడం జరిగింది అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 30 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టి అమలు పరుస్తున్నామన్నారు. సుమారు 80 లక్షల నిధులతో ఉప్పర సగర కులస్తుల కళ్యాణ మండపం నిర్మాణం ఏర్పాటు కావడం ఎంపీ బీకే పార్థసారథి చొరవతో సాధ్యమైందన్నారు. తానైనా ఎంపీ అయినా పెనుగొండ నియోజకవర్గం అభివృద్ధి పరచడమే ధ్యేయం అన్నారు. తన వంతు సాయంగా భగీరథ కల్యాణ మండప నిర్మాణానికి తన తండ్రి మాజీ మంత్రి ఎస్. రామచంద్రారెడ్డి గుర్తుగా ఐదు లక్షలు వ్యక్తిగతంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. అంతేకాక కళ్యాణ మండపానికి తారు సిమెంట్ రోడ్డు కూడా ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఉప్పర కులస్తులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఉమ్మడి అనంత జిల్లాలో ఘనంగా సాయుధ దళాల పతాక దినోత్సవ నిర్వహణ

**మొదటిపేజి తరువాయి...** దేశంలో ఆయాప్రాంతాలలో ప్రకృతి వైపరీత్యా సంభవించే వరదలు, భూకంపాలు, తుఫానులు వాటిలినప్పుడు మరణానికి సైతం వెనకాడకుండా సైనిక దళాలు చేపట్టిన సహాయ కార్యక్రమాలు దేశప్రజల మన్ననలను, అభిమానాన్ని చూర గొంటున్నాయని తెలిపారు. దేశ సేవలో భాగంగా సైనిక దళాలుచేస్తున్న సేవలు అభినందనీయం, చిరస్మర ణీయం అని అభివర్ణించారు. సాయుధ దళాల పతాక దినోత్సవాన్ని పురస్కరించుకొని మాజీ సైనికులు మరియు యుద్ధ సమయంలో మరణిం చిన వారి వారసుల సంక్షేమం కొరకు జిల్లాలోని ఎన్.సి. సి మరియు ఎన్ఎస్ఎస్ విద్యార్థులు హుండీ ద్వారా ప్రజల నుండి విరాళాలను సేకరించి స్టిక్కర్లను, కార్ ఫ్లాగ్స్ ఆయా ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలకు పంపి వాటి అమ్మకం ద్వారా వచ్చిన ఆదాయమును విరాళముగా స్వీకరించబడుతుందని వారు తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు వారి విరాళాలను జిల్లా సైనిక సంక్షేమ శాఖ ఎస్.బి.ఐ ఖాతా నెం. 62076956433 ఐ.ఎఫ్.ఎస్.సి. కోడ్. శ్రీతీవి 0021438 ద్వారా కూడా విరాళాలను అందించవచ్చునని , ఇన్కమ్ ట్యాక్స్ మినహాయింపు పొందవచ్చని ఇరు జిల్లాల కలెక్టర్లు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం ఉదయం అనంతపురం ఆర్ట్స్ కళాశాల నుండి క్లాక్ టవర్ వరకు సైనిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా సైనిక సంక్షేమ శాఖ అధికారి పి. తిమ్మప్ప , మాజీ సైనికుల సంఘం నాయకులు కెప్టెన్ షేకన్న, విశ్వేశ్వర రావు, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ పద్మశ్రీ, కళాశాల ఎన్ సీ సీ అధికారులు రామాంజనేయులు, వెంకమ్మ, ఎన్ సీ సీ , ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు, జిల్లా సైనిక సంక్షేమ శాఖ కార్యాలయం సిబ్బంది గిరీష్, బాబా ఫక్రుద్దీన్, అమర్ నాథ్, అనిల్, డీపీఆర్ఓ గురుస్వామి శెట్టి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా, రాష్ట్ర ర్యాంకుల్లో శ్రీ బాలాజీ విద్యా సంస్థలు



మొక్కలు నాటుతున్న దృశ్యం


డాక్టర్ ఎ.వీరభద్రప్ప

**హిందూపురం డిసెంబర్ 7 ప్రభాతవార్త**

సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలను సాధిస్తూ రాయలసీమకే తలమానికంగా హిందూపురం లోని శ్రీ బాలాజీ విద్యాసంస్థలు నిలిచాయి. విద్యా రంగంలో శ్రీ బాలాజీ విద్యాసంస్థలు దశాబ్దాలుగా ఒక బ్రాండ్ గా నిలిచాయని చెప్పవచ్చు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎ. వీరభద్రప్ప అధ్యాపక, అధ్యాపకేతర బృందంతో సమిష్టిగా కృషి చేస్తూ సత్ఫలితాలను సాధిస్తూ ఇతరులకు స్ఫూర్తిగా నిలిచారు. జూనియర్, డిగ్రీ కళాశాలల్లో రెసిడెన్షియల్, నాన్ రెసిడెన్షియల్ గా అత్యున్నత ప్రమాణాలతో విద్యా బోధన అందిస్తున్నారు. స్థానిక కళాశాలలో చదువుతున్న విద్యార్థులు జిల్లా, రాష్ట్ర స్థాయి ర్యాంకులను సాధిస్తూ టాపర్స్ గా నిలిచి సంచలనం సృష్టిస్తున్నారు. జిల్లాలోనే ఎగ్రేడ్ సాధించిన ఏకైక కళాశాల గా గుర్తింపు పొందింది. ఐఐటి, జేఈఈ, ఇఏపిసెట్, కెసెట్, నీట్ కోచింగ్, ప్రత్యేక క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్, ప్రభుత్వ ఉద్యోగాల పోటీ పరీక్షలకు శిక్షణ, కామర్స్ విద్యార్థులకు సిఏ ఫౌండేషన్ కోచింగ్ ఇస్తున్నారు. ఇంటర్మీడియట్ లో ఎంపీసీ, బైపీసీ, సిఇసి, ఎంఇసి కోర్సులు, డిగ్రీలో బి.ఎస్.సి హానర్స్ నాలుగేళ్ల కోర్సులో మాథ్స్, ఫిజిక్స్, స్టాటిస్టిక్స్, కెమిస్ట్రీ. బీఎస్సీ హానర్స్ లైఫ్ సైన్సెస్ లో బయో టెక్నాలజీ, బోటనీ, జువాలజీ, బీకాం సిఏ కంప్యూటర్ అప్లికేషన్స్, బి బి ఏ హానర్స్ లో బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ కోర్సు అందిస్తున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వీరభద్రప్ప మాట్లాడుతూ న్యూ ఎడ్యుకేషన్ పాలసీ తో నూతన సాంకేతిక విద్యా బోధన, అడ్వాన్స్ టీచింగ్ స్కిల్స్ అందిస్తున్నట్లు వెల్లడించారు. ప్రతిభ గల పేద విద్యార్థులకు అన్ని పుస్తకాలు ఉచితంగా ఇస్తూ మెరిట్ స్కాలర్ షిప్ ను కూడా అందజేస్తున్నారు. చక్కటి సాంప్రదాయాలకు, అమ్మాయిల భద్రత కు, ఉన్నత ఉద్యోగాల సాధనకు చక్కటి అవకాశాలు ఉన్న అంశాలను తెలిపారు. ప్రతి విద్యార్థి పట్ల వ్యక్తిగత శ్రద్ధ తీసుకొని ప్రతి వారం పరీక్షలు నిర్వహించి ఫలితాలను ఎప్పటికప్పుడు తల్లిదండ్రులకు అందిస్తున్నామని, ఇందులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి 100 ఫలితాలను సాధిస్తున్నామని వివరించారు. ఎన్.ఎస్.ఎస్. సేవా కార్యక్రమాలను కూడా నిర్వహిస్తూ విద్యార్థుల్లో సామాజిక బాధ్యతలను కూడా నేర్పించడం ప్రశంసనీయం.

## విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం బాటలు వేద్దాం

- ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి
- మన పిల్లల్ని మంచి మార్గంలో నడిపిద్దాం


మెగా పిటిఎంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి.

**కొత్త చెరువు డిసెంబర్07.ప్రభాతవార్త**

విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం బాటలు వేద్దామని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పిలుపునిచ్చారు . కొత్తచెరువు మండల కేంద్రంలో శనివారం జిల్లా పరిషత్ బాలుర ,బాలికల ఉన్నత పాఠశాలలో పిల్లల తల్లిదండ్రుల (మెగా పి టి యం లో) తోనిర్వహించిన ఆత్మీయ సమావేశం నిర్వహించారు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పాల్గొన్నారు. ముందుగా తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశానికి విచ్చేసిన ఎమ్మెల్యేకి హెచ్‌ఎం వాణి పాఠశాల ఉపాధ్యాయులు స్కూల్ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు .. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, మన పిల్లల్ని మంచి మార్గంలో నడిపించాల్సిన బాధ్యత పిల్లల తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులపై ఉందన్నారు. నేటి సమాజంలో సాంకేతిక పరిజ్ఞానం విపరీతంగా పెరగడం వల్ల మానవతా విలువలు బాగా లోపిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో మొబైల్ ను విపరీతంగా వాడకం వల్ల మనిషికి మంచి కంటే చెడు ఎక్కువగా జరుగుతోందన్నారు. మానవతా విలువలను పెంపొందించడానికి కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారి ప్రత్యేక చొరవతో ఈరోజు పిల్లల తల్లిదండ్రులతో ఆత్మీయ సమావేశాన్ని ఉపాధ్యాయులతో కలిసి ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేయడం అభినందించదగ్గ విషయమన్నారు. ప్రతి ఒక్కరూ మంచి ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారిని, మంత్రి నారా లోకేష్ గారు చేస్తున్న ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమాలను ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు తప్పనిసరిగా గుర్తుపెట్టుకుని మనస్ఫూర్తిగా ఆదరించాలని ఎమ్మెల్యే కోరారు. కొత్తచెరువు పాఠశాలలో ప్రగతి సాధించడం విద్యార్థులకు ప్రోగ్రెస్ రిపోర్టు కార్డులను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. విద్య వల్ల జరిగే మంచి , మరియు సెల్ వాడకం వల్ల జరిగే నష్టం పై విద్యార్థులచే నిర్వహించిన నృత్య ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు వాణిబాయి సర్పంచ్ రాధమ్మ స్కూల్ కమిటీ చైర్మన్ భాస్కర్ ఐఎఫ్ఎస్సి మోహన్ రెడ్డి అసిస్టెంట్ డైరెక్టర్ లాజరు మాజీ ఎంపీపీ వాణి శ్రీనివాస్ పూర్వ విద్యార్థి రిటైర్డ్ హెచ్‌ఎం రంగన్న ఎంఈఓ జయ చంద్ర కూటమి పార్టీ నాయకులు సాలక్క గారి శ్రీనివాసులు కన్వీనర్లు రామకృష్ణ, శ్రీనివాసులు, ప్రభుత్వ ఉపాధ్యాయులు ఉపాధ్యాయురాళ్లు ,తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు సమస్యలపై పోరాటం

- 13న ర్యాలీ, కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత
- అధికారంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా.. మాది ప్రజల పక్షమే..!
- అనంత వెంకటరామిరెడ్డి


విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న అనంత

**అనంతపురం సిటీ, డిసెంబర్ 7 ప్రభాతవార్త**

.రైతు సమస్యయలు, ప్రజా సమస్యలపై వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ పోరాటం చేపట్టబోతోందని వైఎస్ఆర్‌సిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. జిల్లా వైసీపీ కార్యాలయంలో కళ్యాణదుర్గం సమన్వయ కర్త తలారిరంగయ్యతో కలిసి శనివారం ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డిమాట్లాడుతూ.. జిల్లాలో రైతుల పరిస్థితి ఆగమ్య గోచరంగా మారిందన్నారు. పండిన పంటలకు గిట్టుబాటు ధర లేదని, ఖరీఫ్‌లో అతివృష్టి, అనావృష్టి మూలగా రైతాంగం తీవ్రంగా నష్టపోయిందన్నారు. వరి, మొక్కజొన్న, వేరుశనగ, పత్తి, వంటి పంటలకు మద్దతు ధర ప్రకటించినా కొనుగోలు కేంద్రాలు లేక దళారులు, వ్యాపారులు చెప్పిన ధరకు రైతులు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. గత ఏడాది క్వింటాల్ వరి ధాన్యం రూ.2700 ఉండగా, ప్రస్తుతం రూ.1700లకు మాత్రమే కొనుగోలు చేస్తున్నారన్నారు. అధిరాకంలో ఉన్నా ప్రతిపక్షంలోఉన్నా వైఎస్ఆర్‌సిపి ప్రజల పక్షాన నిలబడుతుందన్నారు. అందులో భాగంగానే ఈ నెల 13న పార్టీ అధ్యక్షులు జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు నగరంలోని జడ్పి కార్యాలయం ఎదుట ఉన్న వైఎస ఆర్ విగ్రహం వరకు కలెక్టరేట్‌వరకు ర్యాలీగా వెళ్లి కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తామన్నారు. జిల్లా రైతాంగాన్ని దృష్టిలో ఉంచుకుని అన్నిని యోజకవర్గాల సమన్వయ కర్తలు నాయకులు, కార్యకర్తలు, రైతులు ర్యాలీలో భాగస్వామ్యంకావాలని ఆయన పిలుపునిచ్చారు. తలారి రంగయ్య మాట్లాడుతూ.. వైసీపీ ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాలను కూటమి ప్రభుత్వం నిర్వీర్యం చేసిందన్నారు. పండించిన పంటలను అమ్ముకుందామంటే గిట్టుబాటు ధర లభించడం లేదన్నారు. జిల్లాలో పండ్లతోటలు అధికంగా ఉన్నాయని, గిట్టుబాటు ధరతోపాటు మార్కెటింగ్ సౌకర్యాన్ని కల్పించాలన్న లక్ష్యంతో వైసీపీ హయాంలో 50 శాతం సబ్సిడితో కిసాన్ రైలును తీసుకొచ్చామని, ప్రస్తుతం ఆ పరిస్థితి లేదన్నారు. కిసాన్ ఉడాన్, కింద విమానాల ద్వారా సరుకు తరలించే ప్రయత్నాన్ని ప్రభుత్వం చేపట్టాలని డిమాండ్ చేశారు. సాగు నీటి రంగానికిప్రాధాన్యత ఇవ్వాలని హెచ్ఎల్‌సి ఆధునీకరణ చేపట్టాలని ఆన సూచించారు. రైతు సమస్యలపై ఈ నెల 13న వైసీపీ ఆధ్వర్యంలో నిర్వహించే ర్యాలీలో కూటమి భాగస్వామి పార్టీలు కాకుండా అన్ని రాజకీయ పార్టీల పక్షాలు, మేధావులు, రైతు సంఘాలు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

## ఘనంగా ఆత్మీయ సమావేశం

**కళ్యాణదుర్గం టౌన్, డిసెంబర్ 07 ప్రభాతవార్త:**

పట్టణంలోని కెసిజిహెచ్ ప్రభుత్వ హైస్కూల్‌లో శనివారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తల్లిదండ్రులు, ఉపాద్యాయుల ఆత్మీయ సమావేశంను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రెవెన్యూ డివిజన్ అధికారి వసంతబాబు, ఎంఈఓ, సీఐ యువరాజ్ తదితరులు హాజరైయారు. అనంతరం వారు మాట్లాడుతూ పిల్లలందరూ కూడా మంచి చదువును, మంచి నడవడికను అలవర్చుకోవాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, పిల్లల తల్లిదండ్రులు మరియు ఉపాద్యాయులు ఇంట్లోను మరియు పాఠశాలలోను పిల్లలకు మంచి నడవడికను నేర్పిస్తూ మంచి పౌరులుగా వారిని తీర్చిదిద్దడానికి కృషి చేయాలని తెలియజేశారు. ఈ సందర్భంగా పిల్లల తల్లిదండ్రులకు ఏర్పాటుచేసిన ఆట పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు.